విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET
MANA VAARTHA

Telangana | సంపుటి:1, సంచిక:216 | volume: 1, Issue:216 | గురువారం 05 మార్చి 2026 | పేజీలు : 8 | వెల : 3.00

# ములుగు సాగునీటి ప్రాజెక్టులపై మంత్రుల సమీక్ష




**-ప్రాజెక్టుల పురోగతిపై అధికారులతో సమీక్ష...**
**-పనులు వేగవంతం చేయాలని ఆదేశం...**
**-రైతులకు త్వరితగతిన నీరు అందించాలన్న లక్ష్యం...**

**హైదరాబాద్:** ములుగు జిల్లాలో కొనసాగుతున్న సాగునీటి ప్రాజెక్టుల పురోగతిపై రాష్ట్ర సచివాలయంలో మంత్రులు సమీక్ష సమావేశం నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో జరిగిన ఈ సమావేశంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, దనసరి అనసూయ సీతక్క పాల్గొన్నారు. జిల్లాలో కొనసాగుతున్న ప్రధాన సాగునీటి ప్రాజెక్టుల పనుల పురోగతి, నిధుల వినియోగం, ఎదురవుతున్న సమస్యలపై సంబంధిత శాఖ ఉన్నతాధికారులు మంత్రులకు వివరాలు అందించారు. ప్రాజెక్టుల అమలులో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించి పనులు వేగంగా పూర్తిచేయాలని మంత్రులు అధికారులను ఆదేశించారు. రైతులకు సాగునీరు అందేలా ప్రాజెక్టులను నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని సూచించారు. పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని, నిరంతర పర్యవేక్షణతో పనులను ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు. ములుగు జిల్లాలో సాగునీటి వనరులు మెరుగుపడితే రైతులకు గణనీయంగా లాభం చేకూరుతుందని పేర్కొన్నారు. రైతులకు త్వరితగతిన నీటిని అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.

# భారత్‌కు ఫిన్లాండ్ అధ్యక్షుడి రాక



**-రాష్ట్ర పర్యటనలో భాగంగా ఢిల్లీకి చేరుకున్న అలెగ్జాండర్ స్టబ్...**
**-రైసినా డైలాగ్ కార్యక్రమంలో ముఖ్య అతిథి....**

**న్యూఢిల్లీ:** ఫిన్లాండ్ దేశ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్ భారతదేశానికి రాష్ట్ర పర్యటనలో భాగంగా న్యూఢిల్లీకి చేరుకున్నారు. ఆయనకు విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికారు. అధ్యక్షుడు స్టబ్‌కు సాంప్రదాయ పద్ధతిలో గార్డ్ ఆఫ్ ఆనర్ అందించారు. ఈ సందర్భంగా కేంద్ర విదేశాంగ శాఖ సహాయ మంత్రి వి.కే. సింగ్ విమానాశ్రయంలో స్వాగతం పలికారు. ఈ పర్యటనలో భాగంగా అధ్యక్షుడు స్టబ్ రైసినా డైలాగ్ 2026 కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు. ఈ సమావేశంలో కీలక ప్రసంగం చేయనున్నారు. భారతదేశం, ఫిన్లాండ్ దేశాల మధ్య ప్రజాస్వామ్య విలువల ఆధారంగా స్నేహపూర్వక సంబంధాలు కొనసాగుతున్నాయి. అధ్యక్షుడు స్టబ్ పర్యటనతో రెండు దేశాల మధ్య సంబంధాలు మరింత బలపడనున్నాయని అధికారులు తెలిపారు.

# మహిళా పైలట్లలో భారత్ ముందంజ



**డెస్క్:** విమానయాన రంగంలో మహిళల పాత్ర రోజురోజుకు పెరుగుతోంది. ముఖ్యంగా మహిళా పైలట్ల సంఖ్యలో భారత్ ప్రపంచంలోనే ముందంజలో నిలుస్తోంది. భారతీయ విమానయాన సంస్థల్లో పనిచేస్తున్న మొత్తం పైలట్లలో సుమారు 15 శాతం మంది మహిళలే ఉండటం విశేషం. ప్రపంచ సగటు కేవలం 5 శాతం మాత్రమే ఉండగా, భారత్‌లో అది మూడు రెట్లు ఎక్కువగా ఉండడం గర్వకారణంగా భావిస్తున్నారు. పౌర విమానయాన రంగంతో పాటు సైనిక రంగంలో కూడా మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారు. భారత వాయుసేనలో కూడా మహిళా పైలట్లు విజయవంతంగా సేవలందిస్తున్నారు. యుద్ధవిమానాలు, హెలికాప్టర్లు వంటి విభాగాల్లో మహిళలు తమ ప్రతిభను నిరూపిస్తూ ముందుకు సాగుతున్నారు. విమానయాన రంగంలో మహిళల పెరుగుతున్న భాగస్వామ్యం దేశానికి గర్వకారణంగా మారింది. భారత వాయుసేన మహిళలను పైలట్లుగా నియమించడం 1990 దశకంలో ప్రారంభమైంది. అప్పటి నుంచి మహిళలు హెలికాప్టర్లు, రవాణా విమానాలను నడిపే బాధ్యతలు చేపట్టారు. తరువాత కాలంలో యుద్ధవిమానాల విభాగంలో కూడా మహిళలకు అవకాశం కల్పించడం జరిగింది. దీంతో విమానయాన రంగంలో మహిళల అవకాశాలు మరింత విస్తరించాయి. విశేషం ఏమిటంటే మహిళలను పైలట్లుగా ప్రోత్సహించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు లేకపోయినా, భారతదేశంలో మహిళలు పెద్ద సంఖ్యలో ఈ రంగంలో ముందుకు రావడం గమనార్హం. తమ ప్రతిభ, కృషితో ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందుతున్న మహిళా పైలట్లు దేశానికి గర్వకారణంగా నిలుస్తున్నారు.

# మెడికల్ విద్యార్థులకు ఫీజు చెక్కుల పంపిణీ



**-కేటీఆర్ చేతుల మీదుగా ఆర్థిక సహాయం...**
**-పేద విద్యార్థులకు అండగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి...**
**-బీఎల్ఆర్ ట్రస్ట్ ద్వారా 16 మంది విద్యార్థులకు మద్దతు...**

**హైదరాబాద్:** పేద విద్యార్థుల ఉన్నత చదువులకు భరోసా కల్పించే ఉద్దేశంతో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మరోసారి సేవా కార్యక్రమం నిర్వహించారు. బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎంపిక చేసిన 16 మంది వైద్య విద్యార్థులకు వారి విద్యా సంవత్సరం ఫీజుల నిమిత్తం ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొని విద్యార్థులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ పేద కుటుంబాల నుంచి వచ్చిన ప్రతిభావంతులైన విద్యార్థులు వైద్యులుగా ఎదగాలని ఆకాంక్షించారు. సమాజానికి ఉపయోగపడేలా విద్యను అభ్యసించాలని సూచించారు. రాజకీయాలకే పరిమితం కాకుండా సమాజంలోని పేద విద్యార్థులకు అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సేవా దృక్పథాన్ని ఆయన అభినందించారు. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పేదరికం కారణంగా ఏ విద్యార్థి చదువుకు దూరం కాకూడదనే లక్ష్యంతోనే బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిరంతరం సహాయ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా వైద్య విద్య అభ్యసించే విద్యార్థులకు ఫీజుల భారం తగ్గేలా ఆర్థిక సహాయం అందిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైద్య విద్యార్థులు మరియు వారి కుటుంబ సభ్యులు తమ చదువుకు అండగా నిలిచిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కేటీఆర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో మంచి వైద్యులుగా మారి సమాజానికి సేవ చేస్తామని వారు పేర్కొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్ రావు ఆరోపణలు



**-ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను బెదిరిస్తున్నారని విమర్శ...**
**-తరచూ బదిలీలతో పాలన కుంటుపడుతోందని వ్యాఖ్య...**
**-కాంగ్రెస్ నేతల అవినీతిని బయటపెడతామని హెచ్చరిక...**

**హైదరాబాద్:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర ఆరోపణలు చేశారు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను ముఖ్యమంత్రి బెదిరిస్తున్నారని ఆయన విమర్శించారు. కలెక్టర్ల సదస్సులో సీఎం బెదిరింపు ధోరణిలో మాట్లాడుతున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రికి పరిపాలన చేయడం తెలియడం లేదని హరీశ్ రావు వ్యాఖ్యానించారు. అధికారులు పదేపదే బదిలీ అవుతుండటంతో పరిపాలన వ్యవస్థ దెబ్బతింటోందని తెలిపారు. రెండున్నరేళ్లలోనే ఐదుసార్లు భారీ ఎత్తున అధికారులను బదిలీ చేశారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిస్థితులను అర్థం చేసుకునే లోపే అధికారులను బదిలీ చేస్తున్నారని విమర్శించారు. జీహెచ్ఎంసీ కమిషనర్లు కూడా రెండున్నరేళ్లలో నలుగురు మారారని తెలిపారు. ముఖ్యమంత్రి లేదా మంత్రులకు నచ్చకపోతే వెంటనే బదిలీలు చేస్తున్నారని ఆరోపించారు. త్వరలో కాంగ్రెస్ నేతల అవినీతి, బినామీ వ్యవహారాలను బయటపెడతామని హరీశ్ రావు హెచ్చరించారు.

# బాచుపల్లిలో భారీ అగ్నిప్రమాదం



**హైదరాబాద్:** హైదరాబాద్ నగరంలోని బాచుపల్లి ప్రాంతంలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. మియాపూర్–బాచుపల్లి ప్రధాన రహదారి పక్కన ఉన్న ఫర్నిచర్ దుకాణాల్లో అకస్మాత్తుగా మంటలు చెలరేగి తీవ్ర కలకలం రేపాయి. ఈ ఘటనలో ప్రాణ నష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. అయితే కోట్ల రూపాయల ఆస్తి నష్టం జరిగినట్లు తెలుస్తోంది. మంగళవారం రాత్రి సుమారు 10:45 గంటల సమయంలో ఒక దుకాణంలో ప్రారంభమైన మంటలు క్షణాల్లోనే పక్కనున్న షాపులకు వేగంగా వ్యాపించాయి. దుకాణాల్లో కలప, ఫర్నిచర్, ఫోమ్ వంటి తేలికగా మండే పదార్థాలు అధికంగా ఉండటంతో మంటలు వేగంగా వ్యాపించాయి. కొంతమంది వ్యాపారులు దుకాణాల పక్కనే నివాసం ఉండటంతో అక్కడ నిల్వ ఉంచిన వంట గ్యాస్ సిలిండర్లు భారీ శబ్దాలతో పేలాయి. ఆ ప్రాంతంలో మొత్తం సుమారు 25 ఫర్నిచర్ దుకాణాలు ఉండగా, నిమిషాల వ్యవధిలోనే 18 షాపులకు మంటలు వ్యాపించాయి. ఒక్కో దుకాణంలో లక్షల రూపాయల విలువైన కలప సామాగ్రి నిల్వ ఉండటంతో భారీ ఆస్తి నష్టం సంభవించింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఆరు ఫైరింజన్లతో ఘటనాస్థలానికి చేరుకుని రాత్రంతా శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగానే ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చని ప్రాథమికంగా భావిస్తున్నారు. ఘటనపై బాచుపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# చేబర్తి ముదిరాజ్ సంఘం ఏకగ్రీవ ఎన్నిక



**సిద్దిపేట జిల్లా, మార్చి 4, మన వార్త ప్రతినిధి**సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల్ చేబర్తి ముదిరాజ్ సంఘం ఏకగ్రీవంగా ఎన్నుకున్నరు,అధ్యక్షులుగా పోయిల కనకయ్య,ఉపాధ్యక్షులుగా తోట బాలకృష్ణ,ప్రధాన కార్యదర్శి దేశమైన రమేష్,కార్యదర్శిగా కొంతం కనకయ్య,సంయుక్త కార్యదర్శిగా గుర్రాల స్వామి, సలదారునిగా భీమరి వరదరాజు, ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు ముదిరాజ్ సంఘం తెలిపారు, ఈ కార్యక్రమంలో తదితరులు ఉన్నారు.

## ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపటమే ప్రధాన ఎజెండా

**-మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత....**

**-ట్యాంక్ బండ్ పై అవుట్ డోర్ గేమ్ పరికరాల మరమతులు....**

**మధిర, మార్చి4(మనవార్త):** ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపటమే ప్రధాన ఏజెండా గా చేసుకొని అనునిత్యం శ్రమిస్తానని మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాథం అన్నారు.ఇటీవల



మధిర పట్టణ ప్రజలు ట్యాంక్ బండ్ మీదున్న సమస్యలపై మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాతకి వివరించారు.వెంటనే స్పందించిన సుజాత ట్యాంక్ బండ్ పై పారిశుద్ధ్య,చిన్న పిల్లల కోసం స్లైడ్‌లు (జారుడు బల్లలు),స్వింగ్‌లు (ఊయలలు),సీసాల్వ్‌లు (తూగుడు బల్లలు), మెర్రీ-గో-రౌండ్‌లు (తిరిగే చక్రాలు),క్లైంబింగ్ ఫ్రేమ్‌లు (ఎక్కే పరికరాలు) అవుట్ డోర్ గేమ్ పరికరాల మరమతుల పనులను పారిశుద్ధ కార్మికుల చేత చేపట్టించారు.అలాగే మున్సిపల్ కార్మికులు చేపట్టిన పనులను ఆమె దగ్గరుండి పరిశీలించారు.ఈ సందర్భంగా సామినేని సుజాత మాట్లాడుతూ,వార్డుల్లో పారిశుద్ధ్య పనుల్లో నిర్లక్ష్యం చేయకుండా సమస్యలకు వెంటనే స్పందించాలని శానిటేషన్ సూపర్వైజర్ ను,జవాన్ ను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, వార్డు కౌన్సిలర్ బోడెపూడి రేవతి, సామినేని రామనాథం,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వెల్తుల్లపల్లి గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భూమి పూజ




**వెంకటాపూర్ రామప్ప మార్చి 4 మన వార్తా ప్రతినిధి** వెంకటాపూర్(రామప్ప)మండలంలోని వెల్తుర్లపల్లి గ్రామంలో నూతన గ్రామపంచాయితీ శంకుస్థాపనకు భూమిపూజ కార్యక్రమం కాగా,,ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై,కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ డైరెక్టర్-బైరెడ్డి.భగవాన్ రెడ్డి అనంతరం అధికారులు మరియు సర్పంచ్,వార్డు మెంబర్లు కలిసి భగవాన్ రెడ్డి ని శాలువాతో సన్మానించారు.వారితోపాటు,,సర్పంచ్ బొజ్జ.జగన్ మోహన్ రావు-శారద,ఉప సర్పంచ్-గన్నెవెను.స్వామి,కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు-కాగనిడి.శ్రీనివాస రెడ్డి,మాజీ వీరా-బుర్ర.సమ్మయ్య,గీట్ల.తిరుపతి,కట్ల.రజితఖాన్.సలీం,పెండేలా.స్వప్న,గుంటోజు.సాంబమూర్తి,బూరుగుల.శంకర్,గండ్ర-ప్రవీణ్ రావు,బిళ్ళకంటి.సత్యనారాయణ రావు,రాజేశ్వరరావు,తాడిపత్రి.ప్రవీణ్ రావు,వేముల.సంతోష్ రావు మరియు తదితర నాయకులు పాల్గొన్నారు.

## దండేపల్లి లో యూరియా యాప్ గురించి రైతులకు అవగాహన



**ఎల్కతుర్తి మార్చి 4 మన వార్త ప్రతినిధి**హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం దండేపల్లి గ్రామంలో యూరియా యాప్ గురించి రైతులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఏడీఏ సహాయ వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి హాజరై మాట్లాడుతూ రైతులకు యూరియా యాప్ సులభంగా సౌకర్యవంతంగా ఉన్నదని తెలిపినారు. రైతులు యూరియా సిఫారసు కు మించి వాడుతున్నారు దీనివలన భూసారం తగ్గి రాబోయే రోజుల్లో దిగుబడులు తగ్గే అవకాశం ఉంది అన్నారు. ఎరువులు పురుగుమందులు అధిక మోతాదులో వాడటం వల్ల ఎన్నో అనర్ధాలు జరుగుతాయని వివరించినారు. పంజాబ్ రాష్ట్ర తరహాలో క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఉన్నాయి. రైతులు ఆర్గానిక్ వ్యవసాయం వైపు అడుగులు వేయాలని సూచించిన రూ. ఎల్కాతుర్తి మండలం జిలుగుల క్లస్టర్ గ్రామంలో 125 రైతులను ఎంపిక చేసి ఆర్గానిక్ వ్యవసాయం గురించి శిక్షణ ఇవ్వనున్నాము. అలాగే ప్రతి క్లస్టర్ కు రైతులను ఎంపిక చేసి ఆర్గానిక్ వ్యవసాయం శిక్షణ ఇస్తామని చెప్పినారు. రాబోయే రోజుల్లో భూసారం పెంచడానికి జీలుగా పెసర వేసి పొలంలో దున్నాలి అలాగే వరి కోత అయిన తర్వాత కొయ్య కాలు తగలపెట్టకూడదు అని సూచించినారుప్రతి క్లస్టర్ కి భూసార కిట్టు సరఫరా చేసి రైతులకు అందుబాటులో ఉంచుతామని తెలిపినారు రైతులు భూసార పరీక్ష చేయించుకుని తగిన మోతాదులో ఎరువులు వాడాలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ లు పున్నం చందర్ జక్కుల బాబు మరియు దండేపల్లి గ్రామ సర్పంచ్ గోలి పెల్లి సంప త్ ఉపసర్పంచ్ శనిగరపు సందీప్ రైతులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దుబాయిలో చిక్కుకున్న ఎల్కతుర్తి యువకుడు



**-రాకపోకల అంతరాయంతో ఆందోళన....**

**ఎల్కతుర్తి మార్చి 4 మనవార్త ప్రతినిధి** హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండలనికి చెందిన బోంకూరియాదగిరి ప్రైవేట్ కంపెనీ పనుల నిమిత్తం దుబాయ్ పర్యటనకు వెళ్ళగా ప్రస్తుతం ఇరాన్ అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో జరుగుతున్న యుద్ధ పరిస్థితుల ప్రభావంతో విమాన రాకపోకల్లో అంతరాయం ఏర్పడింది.ఈ కారణంగా ఆయన గత నాలుగు రోజులుగా దుబాయిలోనే ఉండిపోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. విమాన సర్వీసులు సక్రమంగా నడవకపోవడంతో స్వదేశానికి తిరిగి రావడంలో ఆలస్యం జరుగుతోంది. ఈ పరిణామంపై కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుతం ఆయన సురక్షితంగానే ఉన్నారని సమాచారం ఉన్నప్పటికీ విమానాల సమస్య పరిష్కారం కాకపోవడంతో ఎప్పుడు తిరిగి వస్తారో స్పష్టత లేదు. ప్రభుత్వం మరియు సంబంధిత అధికార యంత్రాంగం ఈ విషయంపై దృష్టి సారించి అవసరమైన సహాయం అందించాలని స్థానికులు కోరుతున్నారు.ఈ ఘటనపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# ఘనంగా హోలీ పండుగ సంబరాలు



**కొడిమ్యాల మార్చి:04 (మన వార్తా ప్రతినిధి)** కొడిమ్యాల పట్టణం లో ఘనంగా హోలీ సంబరాలు సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలకు అతీతంగా జరుపుకున్నారు అంగడి బజార్ లోని పంచాయతీ ముందు రంగులు చల్లుతూ డీజే సౌండ్స్ తో ఉచ్ఛహంగా నృత్యాలు చేస్తూ కేరింతలు కొడుతూ నిండు నూరేళ్ల సుఖ సంతోషాలతో పాడిపంటలతో ప్రజలు ఆనందంగా ఉండాలంటూ అదే విధంగా ప్రతి సంవత్సరం ఇదే మాదిరిగా హోలీ పండుగ వేడుకలను ఘనంగా జరుపుకోవాలని అన్నారు కొడిమ్యాల పట్టణంలోని వివిధ పార్టీల నాయకులు పోలీస్ శాఖ అధికారులు, విలేకరులకు ప్రత్యేకంగా హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు

# బాలసదన్ విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలి...




**-యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి మార్చి 04** బాలసదనంలో ఉన్న విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు.బుధవారం రోజు భువనగిరి లో గల మీనానగర్ లో బాల సదనంను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆకస్మిక తనిఖీ చేశారు. బాల సదనంలో ఎంతమంది సిబ్బంది ఉన్నారని , అటెండన్స్ రిజిస్టర్ ను పరిశీలించారు. ఎంత మంది విద్యార్థులు ఉన్నారని , విద్యార్థులు ఏ ఏ తరగతులు చదువుతున్నారని అడిగి తెలుసుకున్నారు. బాల సదనంలో ఉన్న పిల్లలతో కలెక్టర్ ముచ్చటించారు. రుచి కరమైన భోజనం అందిస్తున్నారా..అని విద్యార్థులను అడిగి తెలుసు కున్నారు. విద్యార్థులను మీకు ఏమి అయినా కావాలా అని అడగగా పిల్లలు మ్యూజిక్ టీచర్ కావాలని తెలుపగా పిల్లల కోరిక మేరకు మ్యూజిక్ టీచర్ ను తాత్కాలికంగా నియమించాలని సంబంధిత అధికారులను అదేశించారు. విద్యార్థులందరికీ హెల్త్ ప్రొఫైల్ ఉందా అని అడిగి తెలుసు కున్నారు. బాలసదనం లో వాటర్ ఫిల్టర్ పనిచేయడం లేదని తెలపడంతో వెంటనే మరమ్మతులు చేయించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. బెడ్ షీట్ లు సరిగా లేకపోవడం తో కొత్త బెడ్ షీట్లు ఇవ్వాలని సూచించారు. అనంతరం నిర్మాణంలో ఉన్న బాల సదనం భవనం యొక్క వివరాలను అడిగి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి నరసింహా రావు , మున్సిపల్ కమిషనర్ రామలింగం , భువనగిరి తహసీల్దార్ జగన్ మోహన్ ప్రసాద్ , బీ ఆర్ బీ కో ఆర్డినేటర్ అనంత లక్ష్మీ , యశోద , బాలసదన్ సిబ్బంది పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్...

**-పేషెంట్లకు మెరుగైన వైద్యం అందించాలి...**

**-వైద్యులకు సిబ్బందికి సూచించిన జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి...**



**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి మార్చి 04** ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేషెంట్లకు మెరుగైన వైద్య చికిత్స అందించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. బుధవారం రోజు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లడుతూ ఆసుపత్రిలోని ఎన్ని విభాగాలు ఉన్నాయని , ఎంత మంది డాక్టర్ లు ఉన్నారని , ఎంత మంది సిబ్బంది ఉన్నారని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు సగటున ఎంతమంది ఇన్ పేషెంట్ గా అడ్మిట్ అవుతున్నారని తెలుసు కున్నారు. ఆసుపత్రిలో ఉన్న వార్డులను కలియ తిరిగారు , ఇన్ పేషెంట్ తో కలెక్టర్ మాట్లాడుతూ వైద్య సిబ్బంది మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారా , మంచి ఆహారం పెడుతున్నారా..అని ఆరా తీశారు. రోగులకు అందిస్తున్న వైద్య సేవలు , అందుబాటులో ఉన్న సదు పాయాలను పరిశీలించారు. అవసరమైన ఔషధాలు అన్ని అందుబాటులో ఉన్నాయా అని ఆరా తీశారు. గడువు ముగిసిన మందులను చెక్ చేయాలన్నారు. పేషెంట్లకు మందులు ఇచ్చే ముందు ఒకటికి రెండుసార్లు చెక్ చేయాలి అన్నారు. పేషంట్లకి అవసరమైన అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే గర్భిణీ స్త్రీలకు వివిధ రకాల టెస్టులను ప్రభుత్వ ఆసుపత్రిలోనే చేయాలన్నారు. గర్భిణీ స్త్రీలకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెంచాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించాలని , సమయ పాలన పాటించాలని సూచించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు హెల్త్ ప్రొఫైల్ చెక్ చేయాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని , వైద్యులు , సిబ్బంది అందరూ అంకితభావంతో బాధ్యతా యుతంగా విధులు నిర్వర్తించాలని అన్నారు. ఆసుపత్రిలోని అన్ని విభాగాలను , పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.జీ జీ.హెచ్ లో నిర్మాణంలో అదనపు గదుల నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణం పనులను త్వరగా పూర్తి చేయాలి అన్నారు. అవసర మైన ఫర్నిచర్ కోసం ప్రతి పాదనలు పంపాలన్నారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపర్డెంట్ పాండు నాయక్ , డాక్టర్స్ సిబ్బంది , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రైల్వే డబల్ లైన్ కోసం భూసేకరణ భూములను పరిశీలించిన అధికారులు....

**-పాత ఆర్వబి వద్ద నీరు నిలవకుండా చర్యలు చేపడతాం డిఎన్ ధర్మరాజు...**

**- డబల్ లైన్ నిర్మాణం కోసం భూములను ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాం గ్రామస్తులు...**

**చిన్న శంకరంపేట మార్చి 4 ( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండలంలోని మిర్జాపల్లి రైల్వే డబుల్ నైన్ కోసం



భూసేకరణ భూములను మెదక్ ఆర్ డి ఓ రమాదేవి, రైల్వే డిఎన్ ధర్మరాజు, తహశీల్దార్ మాలతి, పరిశీలించారు భూ సేకరణకు ఉన్న అడ్డంకులు అడిగి తెలుసుకున్నారు, డబల్ లైన్ నిర్మాణం కోసం భూములు ఇస్తామని ఎలాంటి అభ్యంతరం లేదని భూములు ఇవ్వడానికి మేము సిద్ధంగా ఉన్నామని భూ యజమానులు తెలిపారు, బ్రిడ్జి వద్ద వర్షాకాలం వస్తే నీరు నిలువ ఉండడంతో రాకపోకలకు పూర్తిగా ఇబ్బందులే ఎదురవుతున్నాయని, సుమారు 10 గ్రామాల ప్రజలు ఈ దారి వెంటే నార్సింగి మండల కేంద్రానికి 44వ జాతీయ రహదారికి వెళ్లడం జరుగుతుందని, నీరు నిల్వ ఉండడంతో గ్రామం దిగ్బంధమవుతుందని మిర్జాపల్లి నుండి చిన్న శంకరం పేట మండల కేంద్రానికి వెళ్లాలంటే చుట్టూ తిరిగి వెళ్లే పరిస్థితి నెలకొంటుందని దీంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుందని, నీరు నిలవకుండా చూస్తేనే భూములను ఇస్తామని వారు తెలిపారు, ఈ సందర్భంగా రైల్వే డిఎన్ రాజు బ్రిడ్జి వద్ద నీరు నిలవకుండా చర్యలు చేపడతామని విషయం గ్రామస్తులు కూర్చొని మాట్లాడి స్థలం అప్పగిస్తే రోడ్డు నిర్మించి ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు, బ్రిడ్జి వద్ద నీరు నిలవకుండా ఉండేందుకు చర్యలు తీసుకుంటామని ఎట్టి పరిస్థితుల్లో బ్రిడ్జి వద్ద నీరు ఉండదని ఆయన హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రమాదేవి, తహసిల్దార్ మాలతి, భూ సేకరణ అధికారి రమేష్, రైల్వే అధికారులు డిఎన్ ధర్మరాజు రాకేష్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజు, మాజీ జెడ్పిటిసి పోతరాజు రమణ, మాజీ సర్పంచ్ జనార్ధన్, మాజీ ఉపసర్పంచ్ మనోజ్ కుమార్, గంగాధర్ గౌడ్ యాదగిరి, సంజీవ్, కృష్ణ, శ్రీనివాస్ గౌడ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డుదారులకు గుడ్ న్యూస్..!



**-3 నెలల బియ్యం ఒకేసారి పంపిణీ..!**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి మార్చి 04** రేషన్ కార్డు లబ్ధిదారుల విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాబోయే వేసవి కాలం దృష్ట్యా ఒకేసారి మూడు నెలల సరిపడా రేషన్ బియ్యం లబ్ధిదారులకు పంపిణీ చేయాలని నిర్ణయించింది.ఏప్రిల్ , మే , జూన్ ఈమూడు నెలలకు సంబంధించిన బియ్యం ఏప్రిల్ నెలలోనే పంపిణీ జరిగేలా చూడాలని రాష్ట్రాలకు కేంద్ర పౌర సరఫరాల శాఖ లేఖలు రాసింది. మార్చి మొదటి వారంలోనే ఎండలు మండి పోతున్నాయి. రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు భారీగా నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ఈ నేపథ్యంలో రాబోయే ఎండలను దృష్టిలో ఉంచు కుని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం తీసుకుంది.సన్న బియ్యం నిల్వల సామర్థ్యంపై ఆందోళన..దేశవ్యాప్తంగా తెలంగాణ రాష్ట్రంలోనే రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నారు. ఒక్కో లబ్ధిదారుడికి నెలకు 6 కిలోల చొప్పున సన్నబియ్యం తెలంగాణ ప్రభుత్వం పంపిణీ చేస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో ఫుడ్ సెక్యూరిటీ కార్డుల సంఖ్య పెరిగింది. దాదాపు కోటికి పైగా కార్డులు ఉన్నాయి. ఒకేసారి మూడు నెలలకు సరిపడ కోటా ఇవ్వాలని కేంద్రం సూచించడంతో ఆ మేరకు సరిపడా బియ్యం కోటా నిలువలు , సాధ్యా సాధ్యాలను తెలంగాణ ప్రభుత్వం పరిశీలిస్తోంది.ఎదురయ్యే సమస్యలు.ఒకేసారి మూడు నెలల కోటా పంపిణీ చేయాలని కేంద్రం యోచిస్తుండగా గత అను భవాల దృష్ట్యా అనేక సమస్యలు సైతం ఎదురయ్యే అవకాశాలు ఉన్నాయి. గతేడాది వర్షాకాలంలో ఒకే దఫా మూడు నెలల కోటాను పంపిణీ చేశారు. ఆ సమయంలో ఇటు లబ్ధిదారులు , రేషన్ డీలర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మూడు నెలల బియ్యం కోటా ఒకేసారి పంపిణీ చేయడం ద్వారా రవాణా ఛార్జీల ఖర్చు తగ్గనుండటంతోపాటు..డీలర్లు , హమాలీ కూలీ కలిసొచ్చే అవకాశముంది. కానీ ఆ బియ్యం నిల్వ చేసే సామర్థ్యం లేకపోవడంతో అది డీలర్లకు సమస్యగా మారింది. ఇక మూడు నెలలకు సంబంధించి మూడు ఒక్కో కార్డుదారుడు 3 సార్లు వేలి ముద్ర (థంబ్) వేయాల్సి ఉంది. దీనికి తోడు సర్వర్ సమస్యలతో ఒక్కో కార్డుకు దాదాపు 15-20 నిమిషాల సమయం పట్టే అవకాశం ఉంది. ఈ సమస్యలను అధికారులు పరిష్కరించాల్సి ఉంది.

# ప్రశాంత వాతావరణంలో ఇంటర్మీడియట్ పరీక్షలు...



**-జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి మార్చి 04** జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. బుధవారం రోజు యాదగిరిగుట్టలో గల ప్రభుత్వ జూనియర్ కాలేజీ లో జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులు పరీక్షలు రాస్తున్న తీరును నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా , పారదర్శకంగా నిర్వహిస్తున్నామన్నారు. పరీక్ష కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సౌకర్యాలను , సీసీ కెమెరా వ్యవస్థను పరిశీలించారు. విద్యార్థుల హాజరు శాతం తనిఖీ చేశారు. ప్రశాంత వాతావరణంలో విద్యార్థులు పరీక్షలు రాసేలా చూడా లన్నారు. మాల్ ప్రాక్టీస్ కి ఆస్కారం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జవాబు పత్రాల రవాణాకు పటిష్ఠ భద్రతా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్షలు పూర్తయ్యేంత వరకు విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులూ తలెత్తకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యసభ లో సీఎం రేవంత్ రెడ్డి మాదిగలకు ఒక సీటు ఇవ్వాలి

**-ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు కానాపురం లక్ష్మణ్ మాదిగ....**


**ఎల్లారెడ్డి పేట మార్చి 04 : (మన వార్తా ప్రతినిధి )** తెలంగాణలో ఖాళీ అవుతున్న రెండు రాజ్యసభ సీట్లలో సీఎం రేవంత్ రెడ్డి మాదిగలకు ఒక సీటు ఇవ్వాలని తెలంగాణ రాష్ట్రంలో సామాజిక న్యాయాన్ని పాటించాలని ఎమ్మార్పీఎస్ ఎం.ఎస్.పి ఎల్లారెడ్డిపేట వీర్నపల్లి ఉమ్మడి మండల ముఖ్య కార్యకర్తల సమావేశం బుధవారం డిమాండ్ చేసింది ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ వీర్నపల్లి మండల అధ్యక్షులు గద్దరాశి భగవంతశీ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో



ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు కానాపురం లక్ష్మణ్ మాదిగ మాట్లాడుతూ ఈనెల మొదటి వారంతో తెలంగాణ రాష్ట్రంలో ఖాళీ అవుతున్న రెండు రాజ్యసభ సీట్లలో కాంగ్రెస్ పార్టీ మాదిగల ఒకటి ఇవ్వాలని విజ్ఞప్తిచేస్తున్న డిమాండ్ చేస్తున్నాం 2024, లో జరిగిన పార్లమెంట్ఎన్నికలలో మూడు ఎస్సి రిజర్వుడు లోకసభ స్థానాలు ఉంటే కాంగ్రెస్ పార్టీ ఒకటి కూడా మాదిగలకు కేటాయించలేదు మాకు లోకసభలో ప్రాతినిధ్యం లేకుండా పోయింది తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన కులం మాదిగలు అయితే ఆ మాదిగలకు ఒక్క సీటు కూడా ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ మాదిగలకు ద్రోహం చేసింది అని తెలియజేస్తున్నాం ప్రస్తుతం రాజ్యసభలోనైనా మాదిగలకు సీటు కేటాయించాలని లేకపోతే మాదిగల అగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించడం జరుగుతుంది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి సామాజిక న్యాయం కాపాడే అవకాశం వచ్చిందని మాదిగల తరపున గుర్తు చేస్తున్నాం ఇప్పటికే లోకసభ లో ఏడుగురు రెడ్లు ఉన్నా కూడా రేపు రాజ్యసభకు కూడా పోటీ పడుతున్నారు ఖాళీ అయ్యే రెండిట్లో ఒకటి మాదిగలకు ఇచ్చి రెండోది ఎవరికి ఇచ్చుకున్నా మాకు అభ్యంతరం లేదని తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో వద్లూరి రాజాం మాదిగ ఎం ఎస్ పి వీర్నపల్లి మండల అధ్యక్షులు తాటి పెల్లి నరసయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ ఎల్లారెడ్డిపేట మండల ఉపాధ్యక్షులు బి రాజేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ వీర్నపల్లి ఉపాధ్యక్షులు సీనియర్ దేవదాసు మాదిగ నాయకులుమల్లారం రాజయ్య మాదిగ ముక్క మధు మాదిగ జాల పెల్లి దేవయ్య మాదిగ కత్తెరపాక అశోక్ మాది శంకర్ మాదిగ శ్రీనివాస్ మాదిగ తదితరులు పాల్గొన్నారు

# అల్వాల్ లో చిన్నారి నందన జన్మదిన వేడుకలు

**ముఖ్య అతిథిగా హాజరైన మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మార్చి 4 మన వార్త :అల్వాల్ డివిజన్ ప్రశాంత్ నగర్ కాలనీ లో చిన్నారి నందన జన్మదిన వేడుకలకు అల్వాల్ డివిజన్ మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై చిన్నారి నందన కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా మంచిగా చదువుకొని గొప్ప స్థాయికి ఎదగాలని దీవించారు. ఈ కార్యక్రమంలో సురేష్ కుమార్,కల్యాణి, లక్ష్మీ దేవి, రామలమ్మ, కిషోర్ కుమార్,వైష్ణవి, అద్వైత్, శివాశీక్ తదితరులు పాల్గొన్నారు.



# మార్చి 6 నుండి జూన్ 12 దాకా ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక




**-సంబంధిత అధికారులను ఆదేశించిన కలెక్టర్ అనురాగ్ జయంతి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి మార్చి 04** మార్చి 6 నుండి జూన్ 12 వరకు నిర్వహించే "ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు , రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి వివిధ శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ సమావేశం ఏర్పాటు చేసి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లడుతూ 99 రోజులకు యాక్షన్ ప్లాన్ తయారు చేయాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలి అన్నారు. ఇందుకు అవసరమైన చర్యలు తీసుకునేందుకు పూర్తి నివేదికలు తయారు చేయాలన్నారు. శానిటేషన్ , పెండింగ్ ఫైల్స్ , రెవిన్యూ శాఖ లో పెండింగ్ ఫైల్స్ , హెల్త్ , హౌసింగ్ , ఎడ్యుకేషన్ , అంగన్వాడీ , అగ్రికల్చర్ , హాస్టల్ , ధాన్యం కొనుగోలు , వంటి వివిధ శాఖల అధికారులు విధి విధానాలు ప్రజలకు తెలియ జేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి , జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ , ఆర్డీవోలు కృష్ణారెడ్డి , శేఖర్ రెడ్డి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రాచర్ల గొల్లపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను స్థానిక ఎల్లారెడ్డిపేట ఎంపీడీవో సత్తయ్య, హౌసింగ్ ఏఈ చైతన్య, గ్రామ సెక్రెటరీ రామకృష్ణ, ఇందిరమ్మ ఇండ్లన పరిశీలన



**ఎల్లారెడ్డిపేట మార్చి: 04 (మన వార్తా ప్రతినిధి)** రాచర్ల గొల్లపల్లి గ్రామంలోని ఇందిరమ్మ ఇళ్ళను పరిశీలించిన ఎంపీడీవో సత్తయ్య మరియు హౌసింగ్ ఏఈ చైతన్య,జిల్లా కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మర్రి శ్రీనివాస్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు గుడ్ల శ్రీనివాస్, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు ముద్ర కోళ్ల సాయి,తో కలిసి పరిశీలించడం జరిగింది. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పురోగతిని అధికారులు ప్రత్యక్షంగా పరిశీలించి, లబ్ధిదారులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. పనులు నాణ్యతతో, వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు తమకు ఇండ్లు మంజూరు చేసిన ప్రభుత్వానికి, పరిశీలనకు వచ్చిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎంపీ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన జవ్వాజి ఆనందరావు



**మధిర మార్చి 4( మన వార్త ):** మధిర నియోజకవర్గం ఎర్రుపాలెం మండలం మీనవోలు గ్రామానికి రాజ్యసభ సభ్యురాలు ఎం పి రేణుకా చౌదరి ఐదు లక్షల నిధులను విడుదల చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జవ్వాజి ఆనందరావు మీనవోలు గ్రామంలో గంగినేని శ్యాంప్రసాద్ సర్పంచ్ కోట కన్నమ్మ,మాజీ సర్పంచ్ వేమిరెడ్డి అనురాధ,గంగినేని శ్యాం ప్రసాద్ తో కలిసి జవ్వాజి ఆనందరావు రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జువ్వాజి మాట్లాడుతూ, ఎర్రుపాలెం మండల అభివృద్ధికి రేణుక చౌదరి గతంలో చేసిన అభివృద్ధి కాక ప్రస్తుతం కూడా అన్ని రంగాలలో అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సందీప్ రెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ గంగినేని సుబ్బారావు,మండల నాయకులు సామినేని చెన్నకేశవరావు ఆవుల గురుబ్రహ్మం జిల్లేపల్లి ప్రసాద్ బాధ సత్యనారాయణ రెడ్డి, లక్కిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కుడుమల శ్రీనివాస్ రెడ్డి మారిపోకు జమలయ్య, ఎడ్లపల్లి భరత్ షేక్ బాజీ వార్డ్ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

# వేల్జిపూర్ మార్గంలో బస్సు సేవలు ప్రారంభం...



**ఇల్లంతకుంట,మార్చి 04 (మన వార్త ప్రతినిధి):** సిరిసిల్ల నుండి వేల్జిపూర్ మీదుగా ఇల్లంతకుంటకు నూతన బస్సు సేవలను గురువారం ప్రారంభించారు. మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సహకారంతో గ్రామ సర్పంచ్ నాయిని నవీన్ కుమార్ గ్రామ ప్రజల సమక్షంలో బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఈ బస్సు సౌకర్యాన్ని సమర్థంగా వినియోగించుకుని ఆక్యుపెన్సీని పెంచాలని కోరారు. విద్యార్థులు,ఉద్యోగులు,వ్యాపారులకు ఈ సేవలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. గ్రామానికి మెరుగైన రవాణా సౌకర్యం కల్పించడంలో ఎమ్మెల్యే అందించిన సహకారం అభినందనీయమని పేర్కొన్నారు. ఇల్లంతకుంటకు నేరుగా బస్సు సేవలు అందుబాటులోకి రావడంతో ప్రయాణికుల ఇబ్బందులు తీరనున్నాయని గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ముఖ్యంగా విద్యార్థులు,ఉద్యోగులు ప్రతిరోజూ సౌకర్యవంతంగా ప్రయాణించే అవకాశం కలిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుండ వెంకటేశం,గ్రామ శాఖ అధ్యక్షుడు గొల్లకోమటి శంకర్ యాదవ్,సీనియర్ నాయకులు మూల బాల్ రెడ్డి,బొల్లారం పరశురాములు,వార్డు సభ్యులు బోజ్జ శ్రీనివాస్,దేశెట్టి కవిత,సంగేపు ముత్తవ్వ,వేములవాడ భారతి,బొల్లారం ప్రసన్నకుమార్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కొండపాక మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



**సిద్ధిపేట జిల్లా,మార్చి 4, మనవార్త ప్రతినిధి** కొండపాక మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి రోగులకు అందించే వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అటెండెన్స్ రిజిస్టర్, ఓపి రిజిస్టర్ వెరిఫై చేశారు. పిహెచ్సి పరిధిలోని ఆయా గ్రామాలలో గల సబ్ సెంటర్ లో ప్రజలకు ఎలా వైద్యం చేస్తున్నారని ఆరా తీశారు. ఆసుపత్రిలో మెడికల్ ఆఫీసర్ నుండి కింది స్థాయి సిబ్బంది వరకు సమయ వేళలు పాటిస్తూ విధులు సక్రమంగా నిర్వహించాలని మెడిసిన్, వైద్య పరికరాలు అన్ని అందుబాటులో ఉంచుకుంటు రోగులకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేయాలని ఆదేశించారు.

# రామాయంపేట మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన శ్రావణ్...



**రామాయంపేట మార్చి 4( మన వార్త ప్రతినిధి)**రామాయంపేట మున్సిపల్ కమిషనర్ గా శ్రావణ్ బాధ్యతలు చేపట్టారు, నూతనంగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన ఆయన మొదటి బాధ్యతగా రామయంపేట పురపాలక సంఘం నుండి కమిషనర్ గా బాధ్యతలు చేపట్టారు అనంతరం ఆయన మాట్లాడుతూ రామాయంపేట మున్సిపల్ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని మున్సిపల్ అభివృద్ధి కోసం తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ప్రజలకు అందుబాటులో ఉంటూ సకాలంలో సేవలు అందిస్తానని పురపాలక నుండి ఎలాంటి అవసరాలు ఉన్న నేరుగా కలవాలని ఆయన తెలిపారు, నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆయన జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్, జిల్లా అదన కలెక్టర్ నగేష్ లను మర్యాదపూర్వ కలిశారు.

## ఈ ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన పనుల గూర్చి ఆయా శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ కె. హైమావతి సమీక్ష..



**సిద్దిపేట జిల్లా, మార్చి 4, మన వార్త ప్రతినిధి** సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హల్ జిల్లాలోని ఏంజీ ఎన్ఆర్ఈజీఎస్ కింద నిర్మాణంలో ఉన్న పనుల ఈ ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన పనుల గూర్చి ఆయా శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ కె. హైమావతి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. జిల్లాలో ఆయా గ్రామంలో ఏంజీ ఎన్ఆర్ఈజీఎస్ కింద చేపట్టిన పనులు అంగన్వాడి భవనాలు, గ్రామపంచాయతీ భవనాలు, సబ్ సెంటర్, గ్రామ మహిళా సమాఖ్య, పుడ్ గ్రైన్ స్టోరేజ్, సిసి రోడ్లు, ఆయా పాఠశాలలో ప్రహరీ గోడ, మరుగుదొడ్ల నిర్మాణాల పైన సమీక్షించారు. అన్నిపాఠశాలల్లో మరుగుదొడ్లు, ప్రహరీ గోడ నిర్మాణాలకు మొదటి ప్రాధాన్యతగా తీసుకుని పనులు పూర్తి చెయ్యాలని ఆదేశించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మంజూరు చేసిన ఈజీఎస్ పనులు పూర్తి చేసిఆనిధులనుసద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ15 రోజులు అత్యంత కీలకం అని ఆయానిర్మాణాలు ఒక ప్రణాళిక ప్రకారం రోజు వత్ళు గా ప్రోగ్రెస్ తీసుకురావాలని ఆయా స్థాయిలో నిర్మాణం పూర్తి కాగానే మాస్టర్ జెనరేట్ చేసుకుని అప్లోడ్ చెయ్యాలని తెలిపారు. ప్రజాపాలన ప్రగతి నివేదిక కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గం, మండలం, గ్రామం వత్ళు గా ప్రారంభాలకు సిద్ధం చెయ్యాలని పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, పంచాయతీరాజ్ ఈఈ చిరంజీవి, ఏఈలుతదితరులు పాల్గొన్నారు.

# అప్రమత్తతతోనే సైబర్ నేరాలకు అడ్డుకట్ట

**-సైబర్ జాగృత దివాస్ అవగాహన కార్యక్రమంలో:ఎస్సై శేఖర్ రెడ్డి....**

**శంకరపట్నం:మార్చి04(మనవార్త ప్రతినిధి)**సాంకేతికత అభివృద్ధి చెందుతున్న నేటి రోజుల్లో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉంటూ సైబర్ నేరాలకు పుల్ స్టాప్ పెట్టాలని కేశవపట్నం ఎస్సై శేఖర్ రెడ్డి సూచించారు. శంకరపట్నం మండలం కాచాపూర్ గ్రామంలో బుధవారం సైబర్ నేరాలపై జాగృత దివాస్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై శేఖర్ రెడ్డి మాట్లాడుతూ,,తక్కువ ధరలకు హోటల్ బుకింగ్,టూర్ ప్యాకేజీల పేరుతో నకిలీ వెబ్సైట్లు,లింకులు పంపించి డబ్బులు దోచుకుంటున్నారని,అధికారిక వెబ్సైట్ల ద్వారానే బుకింగ్ చేసుకోవాలని సూచించారు. బ్యాంక్ ఆన్లైన్ పేరిట కస్టమర్ కేర్ అంటూ ఫోన్ చేసి ఓటీపీలు,పిన్ నెంబర్లు తీసుకొని ఖాతాలు కాళీ చేస్తున్నారని,వ్యక్తిగత వివరాలు ఎవరితో పంచుకోవద్దని హెచ్చరించారు. సోషల్ మీడియా ద్వారా వేధింపులు,బెదిరింపులు చేసే ఘటనలపై అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఇలాంటి సంఘటనలు జరిగిన వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని చెప్పారు. ప్రజలు సైబర్ మోసాలపై జాగ్రత్తగా ఉండి అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే 1930 సైబర్ హెల్ప్ లైన్ నెంబర్ కు కాల్ చేయాలని,లేదా సమీప పోలీస్ స్టేషన్ ను సంప్రదించాలని కోరారు.



## కేంద్ర పెట్రోలియం మంత్రి తక్షణమే రాజీనామా చేయాలి

**–జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు:కర్ర సత్య ప్రసన్న రెడ్డి....**

**శంకరపట్నం మార్చి04(మనవార్త ప్రతినిధి)** కేంద్ర పెట్రోలియం గ్యాస్ మంత్రి హర్దీప్ సింగ్ పూరి వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న రెడ్డి డిమాండ్ చేశారు.ఆల్




ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా లంబ మరియు తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు పిలుపు మేరకు బుధవారం శంకరపట్నం మండలం ధర్మారం గ్రామంలో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు సత్య ప్రసన్న రెడ్డి మాట్లాడారు,,యుక్త వయస్సు బాలికలను మానసికంగా,లైంగికంగా వేధించిన విదేశీ రేపిస్టు జెఫ్రీ ఎపిస్టీన్ తో కేంద్ర పెట్రోలియం, గ్యాస్ మంత్రి హర్దీప్ సింగ్ పూరికి సంబంధాలు ఉన్నాయని అలాంటి మంత్రికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సపోర్ట్ చేయడాన్ని మహిళా కాంగ్రెస్ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.చిన్నారులను లైంగికంగా, శారీరికంగా,మానసికంగా,వేధింపులకు గురి చేసినారని వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.హర్దీప్ సింగ్ పూరి వెంటనే రాజీనామా చేయాలని,ప్రధాని నరేంద్ర మోడీ అతన్ని భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యదర్శి నేరెళ్ల కవిత,మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు కవ్వ పద్మ,మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు చింతిరెడ్డి పద్మ తదితరులు పాల్గొన్నారు.

## రామోజీపేట శ్రీరామక్షేత్రం సందర్శించిన తీన్మార్ మల్లన్న.

**–ప్రత్యేక పూజలు నిర్వహించి రాష్ట్ర శ్రేయస్సు కోసం ప్రార్థన...**

**ఇల్లంతకుంట,మార్చి 04 (మన వార్త ప్రతినిధి):** తెలంగాణ రాజ్యాధికార పార్టీ చీఫ్,ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని రామోజీపేటలోని ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం శ్రీరామక్షేత్రాన్ని



భక్తిశ్రద్ధలతో సందర్శించారు.ఆలయానికి చేరుకున్న ఆయనకు అర్చకులు,భక్తులు ఘన స్వాగతం పలికారు.అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో జీవించాలని,రైతులు,కార్మికులు,యువతకు అభివృద్ధి అవకాశాలు కలగాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా మల్లన్న మాట్లాడుతూ ఆధ్యాత్మికత సమాజానికి మార్గదర్శక శక్తిగా నిలుస్తుందని,ప్రతి ఒక్కరూ ధర్మం,నీతి మార్గంలో నడవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## కొముర‌వెల్లి మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ కె హైమావతి ఆకస్మిక తనిఖీ



**సిద్ధిపేట జిల్లా, మార్చి 4, మన వార్త ప్రతినిధి** కొమురవెల్లి మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ కె హైమావతి ఆకస్మికంగా సందర్శించి మధ్యాహ్న భోజనప్రక్రియనుక్షేత్రస్థాయిలో పరిశీలించారు. బాగారా అన్నం, ఆలుగడ్డ, టమాటా గుడ్డు, సాంబారు, పెరుగు లను తనికి చేశారు. భాగార అన్నం ఎలాంటి వాసన, రుచికరంగా లేదని, ఆలుగడ్డ మరి పలచగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మెను ప్రకారం వండకుండా చేసిన వంటలు సైతం నిర్లక్ష్యంగా నాణ్యతగా ఎందుకు చేయలేదని వంట సిబ్బందిపై మండిపడ్డారు. కూరగాయలు లేవని ఇష్టానుసారంగా వంట చేసిపిల్లలకుపెడితేఉపేక్షించేది లేదని హెచ్చరించారు. మెనూ పాటించినందుకు చేసిన వంట నాణ్యతగా చేయనందుకు గాను ఎస్ఓ పైన యాక్షన్ తీసుకోవాలని డీఈఓ కు ఫోన్ ద్వారాఆదేశించారు.అనంతరం తరగతి గదిలో పదవ తరగతి విద్యార్థులతో ఆప్యాయంగా పలకరించారు. పదవ తరగతి పరీక్షలు 14 వ మొదలు కావున కఠిన సబ్జెక్ట్స్ ఏమైనా ఉన్నాయా ఎలా సన్నద్ధం అవుతున్నారని అడగ్గా గణిత సబ్జెక్ట్ పైన రోజు ఒక గంట పాటు అదనంగా తరగతులు నిర్వహించి విద్యార్థులు కలెక్టర్ కు తెలిపారు.గణితాన్ని సులభతరంగా ఎలా నేర్చుకోవాలో రాయలో మెళకువలు నేర్పించాలని అలాగే అన్ని సబ్జెక్ట్స్ పిల్లలకు అర్థం అయ్యేలా మంచి బోధన అందించాలనిఉపాధ్యాయులనుఆదేశించారు.విద్యాలయంలో భోజనం, ఆరోగ్యం, వసతి చదువువిషయంలోవిద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు అత్యంత జాగ్రత్తగా తీసుకోవాలని ఆదేశించారు.

## కొండాపూర్ కింద ఉమ్మడి గ్రామపంచాయతీలో గడ్డం మీద తండాలో ఘనంగా హోలీ పండుగ




**నిజామాబాద్ జిల్లా సిరికొండ( మన వార్త ) మార్చి 4** సిరికొండ మండలం కొండాపూర్ కింద ఒమ్మడి గ్రామ పంచాయితి లో గడ్డమీద తండాలో గణంగా హోలీ పండుగ ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయక్ కర్బారి, జి. బాల్ రాజ్ నాయక్ బి. బద్య కర్బారి యువత మరియు, గ్రామ ఉపసర్పంచ్ జి. రవి నాయక్ జి.బాల్ కిషన్ నాయక్ గిరిజన జన సమితి జిల్లా అధ్యక్షుడు నిజామాబాద్ పాల్గోనాడం జరిగింది.

## రంజన్ పండుగపై పీస్ కమిటీ సమావేశం...



**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి మార్చి 04** రాబోయే రంజాన్ పండుగను ప్రశాంతంగా , సామరస్య వాతావరణంలో నిర్వహించు కోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. బుధవారం రోజు కలెక్టరేట్ లోని మినీ మీటింగ్ హాలులో వివిధ శాఖల అధికారులు , ముస్లిం మత పెద్దలు , వివిధ కుల సంఘాల నాయకులతో అడిషనల్ ఎస్పీ లక్ష్మీ నారాయణ తో కలిసి అదనపు కలెక్టర్ పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రంజాన్ పండుగను సోదరభావంతో , శాంతి భద్రతలకు భంగం కలగకుండా జరుపుకోవాలన్నారు. ప్రార్థనా స్థలాల వద్ద తాగునీరు , పారిశుధ్యం , విద్యుత్ , ట్రాఫిక్ నియంత్రణ , పార్కింగ్ వంటి మౌలిక సదుపాయాలను సంబంధిత శాఖలు సమన్వయంతో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పోలీస్ శాఖ అధికారులు పండుగ రోజుల్లో ప్రత్యేక బందోబస్తు , ట్రాఫిక్ నిర్వహణ చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ పండుగను సంతోషంగా జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని అదనపు కలెక్టర్ సూచించారు. ప్రజల సహకారంతో రంజాన్ పండుగను విజయవంతంగా పూర్తి సమన్వయంతో పండుగ జరపాలన్నారు. ఈ సమావేశంలో మైనారిటీ సంక్షేమ అధికారిని జయమ్మ , మున్సిపల్ చైర్మన్ తంగెళ్ల పల్లి శ్రీవాణి , సంబంధిత శాఖల అధికారులు , పీస్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కుల బహిష్కరణపై కేసు నమోదు

**–చందుర్తి ఎస్సై జిల్లెల్ల రమేష్...**

**చందుర్తి మండలం, మార్చ్ 04, మన వార్త.**చందుర్తి మండలం సనుగుల గ్రామానికి చెందిన మారు శశిపాల్ రెడ్డి, కుటుంబాన్ని కుల బహిష్కరణ చేసి, మానసికంగా వేధింపులకు గురి చేసిన రెడ్డి సంఘ అధ్యక్షుడు పోతుగంటి శ్రీనివాస్ పై కేసు నమోదు చేసినట్లు చందుర్తి ఎస్ఐ జె. రమేష్ బుధవారం విలేకరుల సమావేశం లో తెలిపారు.శశిపాల్ రెడ్డికి 2020 సంవత్సరంలో రామారావు పల్లి గ్రామానికి చెందిన అలేఖ్యతో వివాహం కాగా, వారి మధ్యలో మనస్పర్థలు కారణంగా పలుమార్లు పంచాయతీ నిర్వహించారు. పంచాయతీకి సంఘ అధ్యక్షుడు పోతుగంటి శ్రీనివాస్ రెండు లక్షల దడవత్తు తీసుకోగ, అట్టి పంచాయతీ పరిష్కారం కాకపోవడంతో కోర్ట్ ను సంప్రదించగా, పిర్యాది దారుడు దడవత్ రెండు లక్షలు ఇవ్వమని అడిగితే శ్రీనివాస్ డబ్బులు ఇవ్వను ఏం చేసుకుంటావో చేసుకో అని చెప్పి సంఘం నుండి బహిష్కరించినట్లు తెలిపారు. ఫిర్యాది దారుడిని సంఘ సభ్యుడి కుమారుని వరపూజ (ఎంగేజ్మెంట్ )కి పిలిచినందుగాను వారికీ 5000 వేల రూపాయలు జరిమానా విధించినట్లు దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చందుర్తి ఎస్సై జె.రమేష్ తెలిపారు

## ఏఇ. చంద్రశేఖర్ అధ్యక్షతన లైన్మెన్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు




**–ముఖ్యఅతిథి సిరికొండ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బాకారం రవి....**

**నిజామాబాద్ జిల్లా సిరికొండ( మన వార్త) మార్చి 4** సిరికొండ మండల కేంద్రంలో సబ్ స్టేషన్ వద్ద జాతీయ భద్రత దినోత్సవం సందర్భంగా విద్యుత్ శాఖ ఏఈ చంద్రశేఖర్ అధ్యక్షతన లైన్మెన్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి . బాకారం రవి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముఖ్య అతిథిగా హాజరై విద్యుత్ శాఖ సిబ్బంది సేవలను ప్రశంసించారు. వ్యక్తిగత భద్రత– ప్రతి పౌరుని బాధ్యత అని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ గంగారం, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## కామారం తండాలో అంగన్వాడి కేంద్రం తనిఖీ చేసిన ఎంపీడీవో...



**చిన్న శంకరంపేట మార్చి 4( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండలం కామారం తండా లో ఎంపీడీవో దామోదర్, సర్పంచ్ మోహన్ నాయక్ తో కలిసి పర్యటించారు. గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు, అదేవిధంగా అంగన్వాడి కేంద్రంలో పలు రికార్డులను పరిశీలించి పిల్లలకు అందించే పౌష్టిక ఆహారం గురించి అడిగి తెలుసుకున్నారు, గర్భిణీ స్త్రీలకు పిల్లలకు అందించే పౌష్టిక ఆహారం రికార్డులను ఆయన పరిశీలించి పలు సూచనలు తెలియజేశారు, అనంతరం ఇందిరమ్మ ఇండ్లను, నర్సరీలను, వారు పరిశీలించారు ఉపాధి హామీ పనులను పర్యవేక్షించి ఉపాధి కూలీలతో మాట్లాడి ఉపాధి పనులలో చేపడుతున్న విషయాలను అడిగి తెలుసుకున్నారు, ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి స్వర్ణలత, గూగులోతు నరేష్, సేనాపతి, బానోతు మోహన్, శంకర్, రామ్జు, పీరు, తదితరులు పాల్గొన్నారు.

## బొప్పాపూర్ గొల్లపల్లి శ్రీ సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహించబడిన కార్యక్రమం లో పసుపు కొమ్ములు దంచుతున్న సాయి మహిళ భక్తులు



**ఎల్లారెడ్డిపేట మార్చి:04 (మన వార్త ప్రతినిధి)**ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా శ్రీరామనవమి సందర్భంగా పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో లోక కళ్యాణం కోసం నిర్వహించబడే శ్రీ సీతారాముల వారి కళ్యాణోత్సవానికి అంకురార్పణగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న గోటి తలంబ్రాలు మరియు పసుపు దంచుట కార్యక్రమంలో భాగంగా రాచర్ల బొప్పాపూర్ గొల్లపల్లి గ్రామంలో సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో అంకురార్పణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సత్యసాయి మహిళా భక్తులు పసుపు కొమ్ములను దంచుట, గోటితో తలంబ్రాలు తీయుట, తలంబ్రాలు కలుపుట వంటి పవిత్ర కార్యక్రమాలను భగవాన్ నామస్మరణ, వేదపఠనం మరియు భజనల మధ్య భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.కార్యక్రమంలో సాయి సోదరీమణులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి భావంతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమం లో సత్యసాయి మహిళ విభాగం మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ముదిరాజ్ కులస్తుల ఆధ్వర్యంలో దుర్గమ్మ కు మొక్కలు



**కొడిమ్యాల మండలం, మార్చ్ 04,మన వార్త.**కొడిమ్యాల మండలం కొండాపూర్ గ్రామం బొల్లెం చెరువు లో దుర్గమ్మ కు ముదిరాజ్ కులస్తుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు.మంగళవారం చంద్ర గ్రహణ అనంతరం మొదలుకొని బుధవారం మధ్యాహ్నం వరకు దుర్గమ్మ దేవాలయం అశేష భక్తజనసందోహంతో పులకించింది.గ్రామస్తులు రాత్రంతా దుర్గమ్మ ఆలయ పరిసరాల్లో అమ్మ వారి నామస్మరణ చేస్తూ జాగరణ చేశారు. అర్చకులు శాస్త్రోక్తంగా అమ్మవారి నగలను శుద్ధి చేసి, నైవేద్యలు సమర్పించి,ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొండాపూర్ సర్పంచ్ సామంతుల గంగవ్వ –అంజయ్య అమ్మవారికి దర్శించుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ,కొండాపూర్ –బొల్లెం చేరువు గ్రామం సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని వేడుకోవడం జరిగిందన్నారు.గ్రామస్తులకు ఎలాంటి లోటు పాట్లు లేకుండా అమ్మవారి వేడుకలను నిర్వహిస్తున్న గ్రామ పెద్దలు పసెడ్ల నర్సయ్య, దండవేణి రాజానర్సు, మొర్రి గంగామల్లు లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో గ్రామ యువకులు,కుల సంఘ పెద్దలు, నాయకులు, ముదిరాజ్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# దళితుల పైన దాడులు




**–జాతీయ మాలల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం....**

**గంభీరావుపేట మార్చి 4 మన వార్తా ప్రతినిధి** గంభీరావుపేట మండల కేంద్రంలోని జాతీయ మాల ఐక్యవేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా దళితుల పైన దాడులు జరుగుతూనే ఉన్నాయి రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని దాడి జరిగిన వారికి అండగా నిలవాలని మాట్లాడారు ఏ ప్రభుత్వం వచ్చిన దళితుల మీదనే దాడులు జరుగుతున్నాయి దళితుల స్వేచ్ఛకు భంగం కలిగించే పనులు చేస్తున్న వారిని తక్షణమే అరెస్టు చేయాలని జాతీయ మాలల ఐక్యవేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు దోసలచంద్రం ప్రకటనలో పేర్కొన్నారు

# ఘనంగా హోలీ సంబరాలు



**కొడిమ్యాల మండలం, మార్చ్ 04, మన వార్త.**కొడిమ్యాల మండల వ్యాప్తంగా హోలీ సంబరాలు అంబరాన్నంటాయి. రంగుల పండుగ కేరింతలు, ఆనందోత్సవాల మధ్య బుధవారం ప్రజలు హోలీ పండుగను జరుపుకొన్నారు.కొడిమ్యాల మండలం కొండాపూర్, బొల్లెంచెరువు వీధిలో హోలీ వేడుకలు కనువిందు చేశాయి. చిన్నారులు, యవతీయువకులు, పెద్దలు రంగుల్లో మునిగి తేలారు. పలుచోట్ల హోలీ సందర్భంగా చిన్నాపెద్దా కలిసి ఆడిపాడుతూ.. రంగులు పూసుకుంటూ సందడి చేశారు.

## వీరనారాయణపురం పొదుపు సంఘ సభ్యుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**ఎల్కతుర్తి 04 మార్చి మన వార్త ప్రతినిధి** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రానికి చెందిన సిద్ధాంతి సంతోష్ (3-5/328), వీరాంజనేయ పురుషుల పొదుపు సంఘంలో సభ్యుడిగా కొన సాగుతూఅనారోగ్య కారణాలతో మర ణించిన విషయం తెలిసిందే. మరణంతో కుటుంబానికి ఆర్థికంగా తోడ్పడే ఉద్దేశంతో, సంఘ నిబంధనల ప్రకారం నామినీ అయిన సిద్ధాంతి సాయి ప్రియకు సామూహిక బీమా లబ్ధి రూ. 35,000, అభయనిధి క్లెయిమ్ రూ. 10,000, వ్యక్తిగత పొదుపులు రూ. 5,300, బోనస్ రూ. 618 కలిపిమొత్తంరూ. 50,918లను అందజేశారు. ఈ మొత్తాన్ని సమితి అధ్యక్షులు కాగితాల నాగేశ్వర్, సమితి ఘనకులు హింగే రాజు, సంఘ అధ్యక్షులు బచ్చు శ్రీనివాస్ చేతుల మీదుగా పాలకవర్గ సభ్యులు మరియు సంఘ ఘనకులు చదిరం రమేష్ సమక్షంలో నామినీకి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సంఘ ప్రతి నిధులు మాట్లాడుతూ, సభ్యుల కుటుంబాలకు ఇలాంటి సమయంలో సంఘం అండగా నిలుస్తుందని తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా హోలీ వేడుకలు

**-వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు....**

**వేములవాడ మార్చి 04 (మన వార్త )**వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో రంగుల హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు పాల్గొని నాయకులతో కలిసి ఆనందంగా రంగులు చల్లుకున్నారు. సంప్రదాయ పద్ధతులతో, స్నేహభావం మరియు ఐక్యతను ప్రతిబింబించేలా హోలీ పండుగను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ, హోలీ పండుగ మన సంస్కృతిలో ఐక్యత, ప్రేమ, సోదరభావానికి ప్రతీక అని తెలిపారు. సమాజంలో వర్గ, మత భేదాలు లేకుండా అందరూ కలిసిమెలిసి జీవించాలని పిలుపునిచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నరాల శేఖర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు..

## రిటైర్ ఏఆర్ కానిస్టేబుల్ ఎం.డి. గౌసుద్దీన్ మృతి పోలీసు విభాగంలో విషాదం



**ఎల్కతుర్తి మార్చి 4 మనవార్త ప్రతినిధి** హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని సూరారం గ్రామానికి చెందిన ఏఆర్ (ఆర్మ్డ్ రిజర్వ్) కానిస్టేబుల్ ఎం.డి. గౌసుద్దీన్ అనారోగ్య కారణాల వల్ల బుధవారం సాయంత్రం సుమారు నాలుగు గంటల సమయంలో మృతిచెందారు. ఆయన మృతి వార్త పోలీసు విభాగంలోనే కాకుండా స్వగ్రామంలోనూ తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. గౌసుద్దీన్ గారు విధి నిర్వహణలో క్రమశిక్షణ నిజాయితీకి ప్రతీకగా నిలిచారు. పోలీసు శాఖలో చేరినప్పటి నుండి అనేక ప్రాంతాల్లో సేవలందించారు. హెడ్‌క్వార్టర్స్‌లో పలు సంవత్సరాలు పనిచేసి తన విధేయతను చాటుకున్నారు. అదేవిధంగా ఏటూర్ నగరం, కాజీపేట, ములుగు, వర్ధన్నపేట పోలీస్ స్టేషన్లలో కూడా విధులు నిర్వహించి ఉన్నతాధికారుల ప్రశంసలు అందుకున్నారు. సేవలో ఉన్న సమయంలో ప్రజలతో సౌహార్దపూర్వకంగా మెలిగి, సహచర సిబ్బందితో అనుబంధం పెంచుకున్నారు. ఆయన మరణం కుటుంబ సభ్యులకు తీరని లోటుగా మారింది. పోలీసు అధికారులు, సిబ్బంది మరియు గ్రామస్థులు ఆయన పార్థివదేహానికి నివాళులు అర్పించి కుటుంబానికి సానుభూతి తెలియజేశారు. గౌసుద్దీన్ గారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ఈ దుఃఖాన్ని తట్టుకునే ధైర్యం కలగాలని స్థానికులు ప్రార్థిస్తున్నారు.

## బడ్జెట్‌లో బీసీలకు జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయించాలి



**వేములవాడ మార్చి 04 (మన వార్త )**రంగుల పండుగ హోళీని పురస్కరించుకొని రాష్ట్ర ప్రజలకు మరియు బీసీ సోదరీసోదరులకు బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు, ఉత్తర తెలంగాణ జిల్లాల ఇంచార్జీ పొలాస నరేందర్ శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే ఈ పండుగ, బీసీల జీవితాల్లో రాజకీయ మరియు ఆర్థిక వెలుగులను నింపాలని ఆయన ఆకాంక్షించారు. ఌఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాబోయే రాష్ట్ర బడ్జెట్‌లో బీసీల జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేసి విద్యార్థులకు ఊరటనివ్వాలని డిమాండ్ చేశారు. కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్న 42 శాతం రిజర్వేషన్ల బిల్లును సాధించే వరకు మరియు వాటిని రాజ్యాంగబద్ధంగా 9వ షెడ్యూల్‌లో చేర్చే వరకు తమ న్యాయపోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఌరాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తూ.. త్వరలో భర్తీ చేయబోయే రెండు రాజ్యసభ స్థానాలను బీసీలకే కేటాయించాలని, అలాగే రాబోయే మంత్రివర్గ విస్తరణలో రెండు మంత్రి పదవులను బీసీలకు ఇచ్చి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని విజ్ఞప్తి చేశారు. బీసీల వాటా మరియు కోటా కోసం ప్రతి ఒక్కరూ కులమతాలకు అతీతంగా ఐక్యంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు.

## సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు సిబ్బందికి ముఖ గుర్తింపు తప్పనిసరి...

**-జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి మార్చి 04** జిల్లాలో 85 వివిధ సంక్షేమ హాస్టల్లో చదివే విద్యార్థిని , విద్యార్థులకు సిబ్బందికి (ముఖ గుర్తింపు) యాప్ లో నమోదు చేసుకోవవడానికి చర్యలు




తీసుకోవడం జరుగు తుందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు. రెసిడెన్షియల్ స్కూల్స్ , యస్ సి , యస్.టీ , బీసీ వెల్ఫేర్ , మైనార్టీ , మోడల్ స్కూల్ , కేజీ బివి , హాస్టల్ లో చదివే విద్యార్థినీ విద్యార్థులు సిబ్బంది తప్పకుండా ఈ యాప్ ద్వారా తన హాజరును ముఖ గుర్తింపు (యఫ్ ఆర్ ఎస్) ద్వారా హాజరు శాతం , సిబ్బంది యొక్క అటెండన్స్ ధ్రువీకరించడం జరుగు తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల కలెక్టర్ భాస్కర్ రావు , రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి , జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి , జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## బోయినపల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకస్మిక తనిఖీ



**-కేజీబీవీ విద్యార్థులతో భోజనం చేసిన కలెక్టర్ గరిమ అగ్రవాల్....**
**-బోయినపల్లి కేజీబీవీ ఆకస్మిక తనిఖీ...**

**బోయినపల్లి, మార్చి -04 (మన వార్త )**బోయినపల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) ను కలెక్టర్ గరిమ అగ్రవాల్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కిచెన్, వంట గది, బియ్యం, పప్పులు, గుడ్లు ఇతర ఆహార పదార్థాలను పరిశీలించారు. మధ్యాహ్న భోజన సమయం కావడంతో మెనూ పరిశీలించి.. కలెక్టర్ ప్లేట్ తీసుకొని భోజనం తీసుకుని విద్యార్థులతో కలిసి కింద కూర్చొని తిన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా? అని ఆరా తీశారు. ఈ రోజు తింటున్న ఆహారంలో విటమిన్లు, ప్రోటీన్లు, కార్బోహైడ్రేడ్స్ ఏమి ఉన్నాయో ప్రశ్నించారు? రోజూ ఎంత పరిమాణంలో తీసుకోవాలి.. విద్యార్థులు వార్షిక పరీక్షలకు ఎలా సిద్ధం అవుతున్నారని ప్రశ్నించారు? ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. అనంతరం విద్యాలయం పై అంతస్తులో నిర్మిస్తున్న గదులు, టాయిలెట్లు ఇతర పనులపై ఉపాధ్యాయుల నుంచి కలెక్టర్ వివరాలు తెలుసుకున్నారు. పదో తరగతి, ఇతర తరగతుల విద్యార్థులు ప్రతి సబ్జెక్ట్ కు సంబంధించి అన్ని పాఠాలు చదవాలి.. రాయాలి అని సూచించారు. సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, లక్ష్యం నిర్దేశించుకొని ముందుకు వెళ్లాలని పిలుపు ఇచ్చారు. ఉద్యోగం లేదా వృత్తిలో స్థిరపడిన తర్వాత మిగతా విషయాలు ఆలోచించాలని దిశానిర్దేశం చేశారు.

## మెరుగైన వైద్య సేవలు అందించాలి



**బోయినపల్లి, మార్చి - 04 (మన వార్త )**వైద్యులు, సిబ్బంది రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. బోయినపల్లి ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రంలో కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ల్యాబ్, ఇన్ పేషెంట్ వార్డ్, వ్యాక్సిన్లు, ఓపీ రిజిస్టర్ పరిశీలించి.. సూచనలు చేశారు. సిబ్బంది హాజరు రిజిస్టర్ తనిఖీ చేశారు. రోజు ఎంత మంది పేషెంట్లు వస్తున్నారో అని అడిగి తెలుసుకున్నారు. గర్భిణుల రిజిస్ట్రేషన్, టీకాలు, మందుల పంపిణీపై ఆరాతీశారు. పలువురు పేషెంట్లతో మాట్లాడి .. వారి ఆనారోగ్య సమస్యను తెలుసుకున్నారు. పీ హెచ్ సీ పరిధిలో కొత్తగా, ఇప్పటికే మొదలు పెట్టిన హెల్త్ సబ్ సెంటర్ల నిర్మాణాల పురోగతిపై వైద్యాధికారిని ఆరా తీశారు. వాటి పై అధికారులతో మాట్లాడి పనులు త్వరితగతిన పూర్తి చేసేలా చూడాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రంలో వైద్యులు, సిబ్బంది నిత్యం సమయానుసారంగా అందుబాటులో ఉ ఒడాలని సూచించారు. ఎండాకాలం నేపథ్యంలో ప్రజలకు జాగ్రత్తలు తెలియజేయాలని పేర్కొన్నారు. తహసీల్ కార్యాలయంలో పరిశీలన మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా అధికారులు, సిబ్బంది హాజరు రిజిస్టర్, భూ భారతి రిజిస్ట్రేషన్ గది, కార్యాలయంలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. కార్యాలయానికి వచ్చే వారికి సేవలు అందించాలని సూచించారు. స్లాట్ బుక్ చేసుకున్న వారికి అందుబాటులో ఉ ఒడాలని ఎప్పటికప్పుడు రిజిస్ట్రేషన్లు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా విధులు నిర్వర్తించాలని స్పష్టం చేసారు. ఇక్కడ తహసీల్దార్ నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మార్కండేయ నగర్ అంగన్వాడి స్కూల్లో అన్న ప్రాసన కార్యక్రమం

**-ముఖ్య అతిథులుగా 25వ వార్డు కౌన్సిలర్ కోక్కుల బాలకృష్ణ ఐసిడిఎస్ సీడీపీఓ సౌందర్య....**



**వేములవాడ మార్చి 04 (మన వార్త )**రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని మార్కండేయ నగర్ అంగన్వాడి స్కూల్లో అన్న ప్రసన్న కార్యక్రమం జరిగింది ఐసిడిఎస్ సీడీపీఓ సౌందర్య ఆద్వర్యంలో ముఖ్య అతిథిగా 25 వార్డు కౌన్సిలర్ కొక్కుల బాలకృష్ణ (రాజు) పాల్గొని ముగ్గురు పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు ఇచ్చట సూపర్వైజర్ అంజమ్మ మరియు ఇందులో పాల్గొన్న వాళ్లు తల్లులు పిల్లలు గర్భవతులు బాలింతలు పాల్గొన్నారు పోషణ్ అభియాన్ రాజకుమార్ అంగన్వాడి టీచర్ కే జ్యోతి మరియు ఆయా జ్యోతి తదితరులు పాల్గొన్నారు

## కోరపల్లి పాఠశాలకు ఇన్స్పైర్ అవార్డ్..




**జమ్మికుంట, మార్చి 04( మన వార్త ప్రతినిధి):**ఇన్స్పైర్ అవార్డ్ 2025 -26 రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలకు కోరపల్లి ప్రభుత్వ పాఠశాల ఎంపికైంది. మండలం లోని జడ్పీహెచ్ఎస్ కోరపల్లి పాఠశాల కు చెందిన ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థి రొంటాల సాయి రిత్విక్ జంతువుల బారి నుండి పంటల రక్షణ కొరకై తయారుచేసిన స్మార్ట్ క్రాప్ ప్రొటెక్షన్ ఫ్రమ్ అనిమల్స్ కు రాష్ట్రస్థాయి ఇన్స్పైర్ అవార్డ్ కు 2025-26 ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేతిరి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ ఇన్నోవేషన్ కి గైడ్ టీచర్లుగా వ్యవహరించిన పెండెం శ్రీనివాస్ మరియు రవికాంత్ రాజులను ప్రధానోపాధ్యయులు మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణంలో పాల్గొన్న ములుగు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బడే నాగజ్యోతి



**వెంకటాపురం మార్చి 4 మనవార్త** వెంకటాపురం మండల కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర స్వామి తిరు కళ్యాణానికి హాజరై,మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ములుగు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బడే నాగజ్యోతి. ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో శ్రీ పద్మావతి అలివేలుమంగా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి తిరు కళ్యానంలో స్వామి వారికి మొక్కలు చెల్లించుకున్న అనంతరం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గోదావర్తి నర్సింహమూర్తి,మండల పార్టీ అధ్యక్షులు గంప రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ వేంకటేశ్వరస్వామి ఆశీస్సులు జిల్లా ప్రజలపై ఉ ఒడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీనియర్ నాయకులు గోదావర్తి నర్సింహమూర్తి,మండల పార్టీ అధ్యక్షులు గంప రాంబాబు, సర్పంచులు పూజారి ఆదిలక్ష్మి,రమాదేవి సోలం ఓంపతి రావు,సీనియర్ నాయకులు వేల్పురి లక్ష్మీనారాయణ,బట్ట నాగేంద్ర బీఆర్ఎస్ నాయకులు మంచర్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# బ్రదర్స్ టీం కు అభినందనలు..



**జమ్మికుంట, మార్చి 04( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట బ్రదర్స్ టీం ను సురక్ష ,శ్రీ కృష్ణ హాస్పిటల్స్ యాజమాన్యం అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రదర్స్ టీం ఆధ్వర్యంలో ఘనంగా హోలీ వేడుకలు ఏర్పాటు చేసినందుకు ముందుగా అభినందనలు అని చెప్పారు.జమ్మికుంట లోని పిల్లల నుండి పెద్దల వరకు అందరు కూడా చాలా ఉత్సాహంగా పండగ వాతావరణం లో వేడుకలు చేసుకున్నారన్నారు. యువకులు రోడ్లపై,తిరగకుండా బావిలలో ఈతకు వెళ్లకుండా మంచి ఆలోచన చేశారని చెప్పారు.ప్రతి సంవత్సరంలా పిల్లలు హోలీ ఆడుకుంటూ మత్తు పదార్థాలు సేవించుకుంటూ బైక్ ల మీద బైక్ రైడ్లతో తిరిగి ఆక్సిడెంట్లకు గురికాకుండా జమ్మికుంట పట్టణం మరియు మండలంలో యాక్సిడెంట్ల రేటు తగ్గడం, మరియు ఒక మంచి మార్పు తీసుకొచ్చారని సురక్ష ఆసుపత్రి డాక్టర్ కనబోయిన తిరుపతి మరియు శ్రీ కృష్ణ ఆసుపత్రి మేనేజ్మెంట్ కట్కూరి రాజేందర్ రెడ్డి అన్నారు. ఈ విషయం పై బ్రదర్స్ టీం ఆర్గనైజర్స్ అయిన పాతకాల ప్రవీణ్, సింగిరెడ్డి రంజిత్ రెడ్డి, సామల వెంకటరెడ్డి, గట్టు సాయిరాం, పసునూటి శివ, పనికారి మహేష్, కొత్త గణపతి రెడ్డి, మహేష్ ప్రణయ్, అడువాల అవినాష్, పైడిపల్లి సందీప్, చిలుక హరి కుమార్, సుంకరి విశ్వంత్, గద్దల కార్తీక్, బండి సాయి కృష్ణ, అకిరా నందన్, శ్రీమాన్ లను శాలువాలతో సన్మానం చేసి అభినందలు తెలియజేశారు.

# గ్రీన్ పట్టణంగా తీర్చి దిద్దుతా..



**–చైర్మెన్ ప్రశాంత్ కుమార్...**

**జమ్మికుంట, మార్చి 04( మన వార్త ప్రతినిధి ):**మొక్కలు నాటిన మున్సిపల్ చైర్మన్.జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ గా మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) ఎన్నికైన తర్వాత మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ యొక్క గ్రీన్ ఇండియా ఛాలెంజ్ రాష్ట్ర కోఆర్డినేటర్ గర్రెపల్లి సతీష్ అధ్యర్యంలో జమ్మికుంట మున్సిపల్ కార్యాలయ పార్క్ పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) మాట్లాడుతూ నేను గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమంలో పాల్గొని అనేక మొక్కలు నాటడం జరిగిందని తెలిపారు. ప్రస్తుత కాలుష్య ప్రపంచంలో ఈ మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం అనేది గొప్ప విషయం అని చెప్పారు.పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని చెప్పారు.రానున్న ఈ 5 సంవత్సరాల కాలంలో విడతల వారిగా మొక్కలు నాటి ఈ కార్యక్రమం మరింత విజయవంతం చేస్తూ గ్రీన్ పట్టణంగా తీర్చి దిద్దుతా అని అన్నారు. ఈ కార్యక్రమంలో చెప్యాల రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందకుంట పాఠశాల విద్యార్థులు పారిశ్రామిక సంస్థల సందర్శన..




**ఇల్లందకుంట,మార్చి 04( మన వార్త ప్రతినిధి):** పారిశ్రామిక సంస్థల సందర్శనలో భాగంగా బుధవారం పి ఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఇల్లందకుంట విద్యార్థిని విద్యార్థులు జమ్మికుంట లోని కాటన్ జిన్నింగ్ మిల్లులు, రైస్ మిల్లులు మరియు ప్రకాశం కృషి విజ్ఞాన కేంద్రం, అగ్నిమాపక కేంద్రం లను సందర్శించారు. అకాడమిక్ క్యాలెండర్ లో భాగంగా విద్యాశాఖ అధికారుల ఆదేశాల మేరకు విద్యార్థులు కాటన్ మిల్లులో జరిగే కార్యక్రమాలను వీక్షించారు. పలు విషయాలను, వారి యొక్క సందేహాలను ఆయా పరిశ్రమలలోని నిపుణులను అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా కృషి విజ్ఞాన కేంద్రంలోని సేంద్రియ ఎరువుల తయారీ విధానం వాటి యొక్క ఉపయోగాలు, వ్యవసాయ వైవిధ్యానికి సంబంధించిన పంటల తీరును శాస్త్రవేత్తలను అడిగి తెలుసుకున్నారు. జమ్మికుంట అగ్నిమాపక కేంద్రంలో ముఖ్యంగా వేసవికాలంలో మరియు ఇతర కాలాలలో రాబోయే అగ్ని సంబంధిత విపత్తులను, గృహ ఉపయోగ గ్యాస్ సిలిండర్ ప్రమాదాలను ఎదుర్కోవడంలోని మెలకువలను తెలుసుకున్నారు విద్యార్థుల సందేశాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు తస్లీన్ నజ్మీన్, ఉపాధ్యాయులు చిటికెన వేణు, శంకర్, కొండ సత్యం, అన్నపూర్ణ,ఐలయ్య, లావణ్య, రామకృష్ణ, పరమేశ్వర్, దేవేందర్, కాటన్ మిల్లు యాజమాన్యం ఆకుల రాజయ్య, ప్రకాశం కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త వెంకటేశ్వరరావు, అగ్నిమాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేని వైబ్రేంట్ జూనియర్ కళాశాలపై చర్యలు ఉండవా..?




**తెలంగాణ స్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, మార్చి 4, మనవార్త.**హనుమకొండ జిల్లాలో అనుమతి లేని జూనియర్ కళాశాలలు జోరుగా కొనసాగుతున్నాయి. ప్రభుత్వ నిబంధనలను ఏమాత్రం లెక్కచేయకుండా తమ ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తూ ఒకే అనుమతితో రెండు మూడు కాలేజీలు కొనసాగిస్తున్నారు. ఈ అనుమతి లేని వైబ్రేంట్ జూనియర్ కళాశాలకు డిస్టిక్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ (డీఐఈఓ) గోపాల్ అండదండలు పుష్కలంగా ఉన్నట్టు ప్రజలు వాపోతున్నారు. ఇంటర్మీడియట్ బోర్డు విద్యా వ్యవస్థ వ్యాపారంగా మారిపోయింది అనడానికి ఈ వైబ్రాంట్ జూనియర్ కళాశాల ఒక ఉదాహరణగా చెప్పుకోవచ్చు. సంబంధిత జిల్లా ఉన్నతాధికారి గోపాల్ తన బాధ్యతలను మరిచి అనుమతి లేని కళాశాల యాజమాన్యాల వద్ద భారీగా కాసుల దండుకుని చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అనుమతి 1 కళాశాలలు 2 ఏంటని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా డిఐఈఓ గోపాల్, అనుమతి లేని కళాశాలలకు సహకరించకుండా, ప్రభుత్వ నిబంధనలను అమలు పరచాలని, వారిచ్చే కాసులకు కక్కుర్తి పడకుండా వాటిపై చర్యలు తీసుకోవాలని, లేదంటే జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేస్తామని విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, హెచ్చరిస్తున్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న సింగిరెడ్డి పద్మారెడ్డి




**తెలంగాణ స్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, మార్చి 4, మనవార్త.** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని పిఎన్టి కాలనీలో నిర్మిస్తున్న శ్రీ భూనీళ వెంకటేశ్వర స్వామి నూతన ఆలయ ప్రతిష్ట మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మార్చి 4,5,6, తేదీలలో మూడు రోజులపాటు వేద పండితులు ఈ కార్యక్రమాలను నిర్వహిస్తారు. మొదటి రోజు మహోత్సవంలో భాగంగా శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి ఆధ్వర్యంలో అంకురారోపణ, యంత్ర ప్రతిష్ట కార్యక్రమాలు దిగ్విజయంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మూడు రోజులపాటు నిర్వహించే ఈ కార్యక్రమంలో బోడుప్పల్ పీర్జాదిగూడ ప్రజలందరూ పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని సింగిరెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ చేతుల మీదుగా మెడికల్ విద్యార్థులకు ఫీజు చెక్కుల పంపిణీ



**తెలంగాణ స్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, మార్చి 4, మనవార్త.** పేద విద్యార్థుల ఉన్నత చదువులకు భరోసా కల్పిస్తూ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. బి.ఎల్.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎంపిక చేసిన 16 మంది ఎంబీబీఎస్ విద్యార్థులకు వారి విద్యా సంవత్సరం ఫీజుల నిమిత్తం ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేతుల మీదుగా జరిగింది. ఈ సందర్భంగా కేటీఆర్ విద్యార్థులకు చెక్కులను అందజేస్తూ, వారి భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలిపారు. కేవలం రాజకీయాలకే పరిమితం కాకుండా, సమాజంలోని పేద విద్యార్థులు వైద్యులుగా ఎదిగేందుకు తన వంతు సహకారాన్ని అందిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ప్రతి ఏటా అనేక మంది విద్యార్థులకు విద్యా ఖర్చుల కోసం ఆర్థిక సాయం చేస్తూ, వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్న లక్ష్మారెడ్డి సేవా దృక్పథం అందరికీ ఆదర్శనీయమని కేటీఆర్ కొనియాడారు. బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. పేదరికం కారణంగా ఏ ఒక్క విద్యార్థి చదువుకు దూరం కాకూడదనే లక్ష్యంతోనే 'బి.ఎల్.ఆర్ చారిటబుల్ ట్రస్ట్' ద్వారా నిరంతరం ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా వైద్య విద్య అభ్యసించే విద్యార్థులకు ఫీజుల భారం కలగకుండా చూస్తామని, వారు భవిష్యత్తులో గొప్ప వైద్యులుగా మారి సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న 16 మంది వైద్య విద్యార్థులు మరియు వారి కుటుంబ సభ్యులు, తమ చదువుకు అండగా నిలిచిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి, తమకు శుభాకంక్షలు తెలిపిన కేటీఆర్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ సర్పంచ్ తిర్మల్ రెడ్డి..



**సిద్దిపేట జిల్లా, మార్చి 4, మన వార్త ప్రతినిధి** మార్కుక్ మండల్ పాములపర్తి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుడు కొనమైన రజిత సదుల్లా ఇంటి నిర్మాణనికి భూమి పూజ కార్యక్రమంలోమాజీ సర్పంచ్ తిర్మల్ రెడ్డి,పాల్గొని కొబ్బరికాయ కొట్టి ముగ్గు పోపియడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కనకయ్య గౌడ్.చెకలి మలేష్,ఒగ్గు లస్మయ్య ఇంద్రమ్మ కమిటీ మెంబర్స్ లక్ష్మణ్ .దేగల స్వామి , ఇంటి లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగాహోలీ సంబురాలు



**రాయపోల్ మార్చి4 (మన వార్త )** సిద్ధిపేట జిల్లా రాయపోల్ మండలంలోని వివిధ గ్రామాల్లో బుధవారం హోలీ పండుగ సంబరాలను ఉత్సాహభరితంగా ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండలంలోని తిమ్మక్కపల్లి గ్రామంలో సర్పంచ్ సత్తు అశోక్ రెడ్డి తో పాటు గ్రామ యువకులు. చిన్నారులు రంగుల హోలీని ఆనందోత్సాహాలతో జరుపుకుని పండుగకు ప్రత్యేక వాతావరణాన్ని తీసుకొచ్చారు. ఉదయం నుంచే యువకులు . పిల్లలు రంగు రంగుల గులాల్‌లతో ఒకరిపై ఒకరు చల్లి, నీటి తుపాకులతో సరదాగా ఆటలాడుతూ సందడి చేశారు. చిన్నారుల నవ్వులు, కేరింతలు గ్రామాల్లో మార్మోగాయి. పండుగ సంబరాల్లో యువకులు. ప్రజలు. పాల్గొని స్నేహభావాన్ని చాటుకున్నారు. చిన్న. పెద్దలు కూడా ఈ వేడుకలో భాగస్వాములై పిల్లలను ప్రోత్సహించారు. సురక్షితంగా హోలీ జరుపుకోవాలని సూచనలు ఇస్తూ, సహజ రంగులను మాత్రమే ఉపయోగించాలని అవగాహన కల్పించారు. వోలీ కన్నుల పండుగ వాతావరణంలో జరిగిన ఈ వేడుక స్థానికులకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సామరస్యానికి, స్నేహానికి ప్రతీకగా భావించే హోలీ పండుగను గ్రామాల్లో యువకులు. మండల ప్రజలు ఎంతో సంతోషంగా శాంతియుతంగా జరుపుకోవడం జరుపుకున్నారు.

## మొలంగూర్ లో ప్రభుత్వభూముల ఖబ్జా పై కలెక్టర్ ఆరా...




**శంకరపట్నం:మార్చి04(మనవార్త ప్రతినిధి)**కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలో ప్రభుత్వ భూముల కబ్జాపై జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆరా తీస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. చారిత్రక నేపథ్యం కలిగిన మొలంగూర్ గ్రామంలో ప్రభుత్వ భూములు పెద్ద మొత్తంలో కబ్జాకు గురయ్యాయని తెలంగాణ జన సమితి పార్టీ జిల్లా అధ్యక్షుడు మోరే గణేష్ ఇటీవల ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశాడు. మొలంగూర్ గ్రామంలో విలువైన ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమవుతుందన్న ఫిర్యాదుపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించారు. గతంలో స్థలం లేక మంజూరైన ప్రభుత్వ కార్యాలయాలు రద్దయిన విషయాన్ని పరిగణలోకి తీసుకున్న కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని గ్రామంలోని వివిధ ప్రదేశాల్లో కబ్జాకు గురైన ప్రభుత్వ భూములకు సంబంధించి పూర్తిస్థాయి నివేదికను సమర్పించాలని మండల రెవెన్యూ అధికారులను ఆదేశించినట్లు తెలిసింది.

## ప్రజల కోసం పనిచేసేది రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వమే



**మార్చి 04 : (మన వార్తా ప్రతినిధి )**ప్రజల కోసం పనిచేసేది తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వమేనని ఏఎంసీ చైర్మన్ షేక్ సాబేరా బేగం పేర్కొన్నారు,ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం బుధవారం ఘనంగా జరిగింది, ఈ సందర్భంగా ఏఎంసి చైర్మన్ షేక్ సాబేరా బేగం స్థానిక గ్రామ సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ ఉప సర్పంచ్ పొన్నాల మనమ్మ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో సత్తయ్య,ను మండల సర్పంచ్ ల ఫోరం అద్యక్షులు దొమ్మాటి నరసయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, ఎఎంసి వైస్ ప్రసిడెంట్ గుండాడి రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులను ఉపసర్పంచ్ వార్డు సభ్యులను ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారు బైరి శోభ రాజిరెడ్డి, బుధవారం ఆహ్వానించారు, వారి ఆహ్వానం మేరకు బుధవారం వెళ్లి ఏఎంసి చైర్మన్ షేక్ సాబేర బేగం, స్థానిక సర్పంచ్ కొండ రమేష్ గౌడ్, లు రిబ్బన్ కత్తిరించి గృహప్రవేశం చేశారు, ఈ సందర్భంగా లబ్ధిదారు బైరి శోభ రవీందర్ రెడ్డి, లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంజూరు చేసిన ఐదు లక్షల రూపాయలతో తాను ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోగలిగినానని ముఖ్యమంత్రి కి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులకు బైరీ శోభ రవీందర్ రెడ్డి,కృతజ్ఞతలు తెలిపారు,ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ కొండ రమేష్ గౌడ్, మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ళను గృహప్రవేశం చేయడం జరిగిందన్నారు, అర్హులైన వారి అందరికీ ఎక్కువ శాతం పెద్ద గ్రామమైనందున రెండవ విడుత ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించాలని కోరారు, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య, మాట్లాడుతూ ఎల్లారెడ్డిపేట మండలానికి 648, ఇందిరమ్మ ఇల్లు మొదటి విడుత మంజూరు అయ్యాయని అందులో 510, ఇల్లు స్లాబ్ లెవల్ కు వచ్చినాయని నియోజకవర్గంలో చక చక పనులు జరుగుతున్నాయని ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశాలు చేసిన లబ్ధిదారులకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పేరిట సారేగా సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి, తన సంత ఖర్చులతో త్వరలో ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ , గ్రామ శాఖ అధ్యక్షులు గుడ్ల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సాహెబ్, మర్రి శ్రీనివాస్ రెడ్డి, గోగూరి శ్రీనివాస్ రెడ్డి ,బండారి బాల్రెడ్డి,మెండే శ్రీనివాస్ యాదవ్, సాయి ప్రేమ్, గుర్రాల రాజిరెడ్డి, పొన్నాల వెంకటరెడ్డి,వంగ శ్రీకాంత్ రెడ్డి, గొర్రె మల్లేశం యాదవ్, కొండ పర్శాగౌడ్, అందె బాబయ్య, వార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు,గృహప్రవేశం సందర్భంగా ఇందిరమ్మ లబ్ధిదారులు అందరికీ విందు భోజనం ఇచ్చారు,

# రాయపోల్ మండల కేంద్రంలోని హోలీ సంబురాలు



**రాయపోల్ మార్చి4 మన వార్త** రాయపోల్ మండల కేంద్రంలో హోలీ పండుగ సంబరాలను మండల కేంద్రమైన రాయపోల్ లో బుధవారం ఘనంగా జరుపుకున్నారు. గ్రామంలోని యువకులు. విద్యార్థులు ప్రజాప్రతినిధులు. ప్రజలు హోలీ పండుగ సందర్భంగా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద వోలీ సంబురాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని హోలీ ఆటలు ఆడి వివిధ రంగులను చల్లుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ విజయవంతంగా జరుపుకున్నారు. కాగా రాయపోల్ తొ పాటు ఆయా గ్రామాల్లో రెండవ రోజు కూడా హోలీ పండుగను ఘనంగా ప్రజలు.యువకులు ఘనంగా జరుపుకున్నారు.

# భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ భవాని,బాలకిషన్..



**సిద్దిపేట జిల్లా,మార్చి 4, మన వార్త ప్రతినిధి** మార్కుక్ మండలం లోని పాములపర్తి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుడు కొనమైన రజిత,సదుల్లా, మరియు దేగల రజిత నవీన్ ఇంటి నిర్మాణనికి భూమి పూజ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దుబ్బాసి భవాని బాలకిషన్,పాల్గొనికొబ్బరికాయ కొట్టి ముగ్గు పోపియడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి,ఉపసర్పంచ్ జుట్టు సుధాకర్, వర్డ్ మెంబర్ నీరుడిరాజు,దేగలస్వామి,ఇంటి లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.


# అన్నదాత కోసం రంగంలోకి మల్లన్న

- ఆగిన కాలువపై గట్టిగా హెచ్చరిక...
- వేల ఎకరాల భవిష్యత్తుపై కీలక హామీ...




**ఇల్లంతకుంట,మార్చి 04 (మన వార్త ప్రతినిధి):** రాజన్న సిరిసిల్ల జిల్లాలో సాగునీటి కోసం ఏళ్లుగా ఎదురుచూస్తున్న 12 గ్రామాల రైతుల ఆశలు నిలిచిపోయిన ఒక్క కిలోమీటర్నర కాలువ పనులతో అటకెక్కాయి.కాళేశ్వరం ప్యాకేజీ 11/6లో భాగంగా ప్రారంభమైన పనులు మధ్యలోనే ఆగిపోవడంతో దాదాపు 10 వేల ఎకరాల సాగుభూమి ఎండబారుతోంది.పొలాల్లో పగుళ్లుడరైతు కళ్లలో ఆవేదనడఇదే ప్రస్తుత పరిస్థితి.ఈ నేపథ్యంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ చీఫ్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న స్వయంగా రంగంలోకి దిగడంతో వ్యవహారం ఒక్కసారిగా వేగం అందుకుంది.ఇల్లంతకుంట మండలంలోని పెద్దలింగాపూర్ గ్రామంలో క్షేత్రస్థాయిలో పర్యటించిన ఆయన,నిలిచిపోయిన కాలువ పనులను పరిశీలించారు.అనంతరం 12 గ్రామాల రైతులు ఏర్పాటు చేసిన దీక్షా శిబిరాన్ని సందర్శించి వారి సమస్యలను నేరుగా విన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ,"అన్నదాతల కన్నీళ్లకు వెలకట్టలేం. కేవలం ఒక్క కిలోమీటర్నర పనులు పూర్తి చేయకుండా 12 గ్రామాలను నీటి కోసం ఇబ్బందులకు గురిచేయడం అన్యాయం.ఈ కాలువ పూర్తయ్యే వరకు నేను వెనక్కి తగ్గను.రైతులకు సాగునీరు అందేలా చేయడం నా బాధ్యత"అని ఘంటాపథంగా ప్రకటించారు.అక్కడికక్కడే నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికు ఫోన్ చేసి పరిస్థితిని వివరించారు.మంత్రి సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి పనులు త్వరితగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.పనుల్లో జాప్యం జరిగితే సహించేది లేదని అధికారులకు స్పష్టంగా హెచ్చరించినట్లు పేర్కొన్నారు.ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యపై స్పష్టమైన భరోసా రావడంతో పెద్దలింగాపూర్ సహా 12 గ్రామాల రైతుల్లో కొత్త ఆశలు చిగురించాయి.మరికొద్ది రోజుల్లోనే నిలిచిపోయిన కాలువ పనులు పూర్తై వేల ఎకరాల సాగుభూమి సస్యశ్యామలం అవుతుందనే ఆశాభావం వ్యక్తమవుతోంది.ఈ కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదం రజినీ కుమార్ యాదవ్,ప్రధాన కార్యదర్శి వట్టె జానయ్య యాదవ్,క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ బంధారపు నర్సయ్య గౌడ్,రాష్ట్ర కార్యదర్శి కొమ్ముల ప్రవీణ్,వుమెన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నీరజ గౌడ్,గీస మధు యాదవ్,జిల్లా అధ్యక్షుడు మల్లేశం,సిద్ధిపేట జిల్లా అధ్యక్షుడు బిక్షపతి తదితరులు,నాయకులు,కార్యకర్తలు మరియు గ్రామాల రైతులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# జొమాటో, స్విగ్గీలకు పోటీగా ర్యాపిడో 'ఓన్లీ'




**హైదరాబాద్** దేశంలో ఆన్‌లైన్ భోజన సరఫరా రంగంలో కొత్త పోటీ ప్రారంభమైంది. రవాణా సేవలతో గుర్తింపు పొందిన ప్రముఖ సంస్థ ర్యాపిడో ఇప్పుడు భోజన సరఫరా రంగంలోకి అధికారికంగా ప్రవేశించింది. 'ఓన్లీ' పేరుతో కొత్త సేవలను ప్రారంభిస్తూ బెంగళూరు నగరంలో పూర్తి స్థాయిలో కార్యకలాపాలు మొదలుపెట్టింది. గత ఏడు నెలలుగా ఎంపిక చేసిన ప్రాంతాల్లో ప్రయోగాత్మకంగా ఈ సేవలను నిర్వహించిన అనంతరం సానుకూల ఫలితాలు రావడంతో విస్తరణకు నిర్ణయం తీసుకుంది.ప్రస్తుతం భోజన సరఫరా రంగంలో ఆధిపత్యం చెలాయిస్తున్న జొమాటో, స్విగ్గీ సంస్థలకు గట్టి పోటీ ఇవ్వాలని ర్యాపిడో లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటివరకు ఈ దిగ్గజ సంస్థలు ప్రతి ఆర్డర్‌పై రెస్టారెంట్ల నుంచి 16 శాతం నుంచి 30 శాతం వరకు కమీషన్ వసూలు చేస్తున్నాయి. ఈ అధిక కమీషన్ల వల్ల చిన్న, మధ్య తరహా హోటల్ యజమానులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పలువురు వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో 'ఓన్లీ' వినూత్న ధరల విధానాన్ని అమలు చేస్తోంది. రూ. 400 కంటే తక్కువ విలువైన ఆర్డర్లకు కేవలం రూ. 25 మాత్రమే, అంతకంటే ఎక్కువ విలువ ఉన్న ఆర్డర్లకు రూ. 50 మాత్రమే సేవా రుసుముగా నిర్ణయించింది. స్థిర రుసుము విధానం అమలు చేయడం వల్ల రెస్టారెంట్లపై కమీషన్ భారం తగ్గి వారికి లాభాలు పెరిగే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి ఈ కొత్త విధానం వల్ల వినియోగదారులకు కూడా ప్రయోజనం కలగొచ్చని అంచనా వేస్తున్నారు. రెస్టారెంట్ల ఖర్చులు తగ్గితే ఆహార ధరలు కూడా కొంత మేర తగ్గే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. ముఖ్యంగా చిన్న హోటళ్లకు ఇది ఊరటగా మారవచ్చని అంటున్నారు.బెంగళూరులో ఈ సేవలు విజయవంతమైతే త్వరలోనే ఇతర ప్రధాన నగరాలకు విస్తరించాలనే యోచనలో ర్యాపిడో ఉన్నట్లు సమాచారం. దేశంలో భోజన సరఫరా రంగంలో కొత్త పోటీ ప్రారంభమవుతున్న ఈ పరిణామం వినియోగదారులకు, వ్యాపారులకు ఎలా ఉపయోగపడుతుందో చూడాల్సి ఉంది.

# భారీ నష్టాల్లో ముగిసిన షేర్ మార్కెట్లు



**హైదరాబాద్** మధ్యప్రాచ్యంలో నెలకొన్న యుద్ధ వాతావరణం భారతీయ షేర్ మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపింది. మరియు దేశాల మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో పెట్టుబడిదారులు భయాందోళనలకు గురై భారీగా అమ్మకాలకు దిగారు. ఫలితంగా వరుసగా మూడో రోజు కూడా దలాల్ వీధిలో సూచీలు క్షీణించాయి.ఈరోజు లావాదేవీలు ముగిసే సమయానికి 1.40 శాతం నష్టంతో 79,116 వద్ద ముగిసింది. ఒక దశలో వెయ్యికి పైగా పాయింట్లు కోల్పోయి గణనీయంగా పడిపోయింది. మరోవైపు 50 385 పాయింట్లు తగ్గి 24,480 వద్ద స్థిరపడింది. గత ఆరు నెలల్లో ఇదే అత్యల్ప స్థాయిగా నమోదు కావడం గమనార్హం.ప్రముఖ సంస్థల షేర్లతో పాటు మధ్యతరహా, చిన్నతరహా సూచీలు కూడా రెండు శాతానికి పైగా క్షీణించాయి. లోహ రంగం, బ్యాంకింగ్ రంగం, స్థిరాస్తి రంగాలకు చెందిన షేర్లు భారీగా పడిపోయాయి. దీంతో పెట్టుబడిదారుల సంపద గణనీయంగా ఆవిరైంది. అయితే సమాచార సాంకేతిక రంగానికి చెందిన షేర్లు స్వల్ప లాభాలతో నిలిచి కొంత ఊరటనిచ్చాయి.ప్రస్తుతం నిఫ్టీకి 24,200 వద్ద కీలక ఆధార స్థాయి ఉందని విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఆ స్థాయి కూడా దాటితే మార్కెట్ మరింత దిగజారే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. వంటి ప్రముఖ సంస్థల షేర్లు ఈరోజు భారీగా నష్టపోయాయి.మార్కెట్ మళ్లీ కోలుకోవాలంటే నిఫ్టీ కనీసం 25,000 స్థాయిని అధిగమించాల్సి ఉంటుందని నిపుణులు సూచిస్తున్నారు. అంతర్జాతీయ పరిణామాలను గమనిస్తూ కొత్త పెట్టుబడుల విషయంలో ఆచితూచి అడుగులు వేయడం మంచిదని వారు అభిప్రాయపడుతున్నారు. పరిస్థితులు చక్కబడే వరకు జాగ్రత్తగా వ్యవహరించడం సురక్షిత మార్గమని చెబుతున్నారు.

# 83 డాలర్లకు చేరిన ముడి చమురు ధర




**హైదరాబాద్** పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు భారీగా పెరిగాయి. ముఖ్యంగా మధ్య ఉద్రిక్తతలు తీవ్రరూపం దాల్చడంతో సరఫరా వ్యవస్థపై ప్రభావం పడుతుందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం బ్రెంట్ ముడి చమురు ధర బ్యారెల్‌కు సుమారు 82.66 డాలర్ల వద్ద నమోదైంది. ఈ వారంలోనే దాదాపు 12 శాతం పెరుగుదల నమోదు కావడం గమనార్హం యుద్ధ ప్రభావంతో చమురు సరఫరా మార్గాలు దెబ్బతింటాయన్న భయంతో పెట్టుబడిదారులు ముందస్తు కొనుగోళ్లకు దిగుతున్నారు. దీని ప్రభావం ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై కూడా పడే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇంధన వ్యయం పెరగడం వల్ల పలు దేశాల్లో ద్రవ్యోల్బణ ఒత్తిడి పెరిగే ప్రమాదం ఉందని వారు అభిప్రాయపడుతున్నారు.ఇదిలా ఉండగా, చేసిన ప్రకటనతో మార్కెట్ కొంత స్థిరపడింది. ప్రపంచ చమురు రవాణాకు అత్యంత కీలకమైన జలసంధి గుండా నౌకల రాకపోకలకు ఆటంకం కలగకుండా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. అవసరమైతే వాణిజ్య నౌకలకు రక్షణ కల్పిస్తామని వెల్లడించడంతో ధరల పెరుగుదల వేగం కొంత తగ్గింది.చమురు ధరల పెరుగుదల భారత్‌కు పెద్ద సవాలుగా మారే అవకాశం ఉంది. దేశ అవసరాల్లో సుమారు 85 శాతం ముడి చమురు దిగుమతులపై ఆధారపడుతోంది. అంతర్జాతీయ ధరలు పెరగడం వల్ల దిగుమతి వ్యయం పెరిగి దేశీయంగా పెట్రోలు, డీజిల్ ధరలు పెరిగే అవకాశముంది. దీని ప్రభావం నిత్యావసర వస్తువుల ధరలపై పడుతూ ద్రవ్యోల్బణాన్ని మరింత పెంచే ప్రమాదం ఉందని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు.ప్రస్తుత పరిణామాలు ఎలా మారుతాయన్నదానిపై ప్రపంచ దేశాలు దృష్టి సారించాయి. పరిస్థితులు చక్కబడకపోతే ముడి చమురు ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి.

## బహిరంగ వేదికల్లో అనుచిత చిత్రీకరణపై గళమెత్తిన కన్నడ నటీమణులు



**హైదరాబాద్** సినిమా ప్రచార కార్యక్రమాలు, గీతాల ఆవిష్కరణ వేడుకలు, పురస్కార కార్యక్రమాలు వంటి బహిరంగ వేదికల్లో హీరోయిన్ల వస్త్రధారణపై చర్చలు జరగడం కొత్త విషయం కాదు. అయితే ఇటీవల కొంతమంది చిత్రకారులు, అంతర్జాల వేదికల ప్రతినిధులు మహిళా నటీమణులను అనుచిత కోణాల్లో చిత్రీకరిస్తున్నారనే ఆరోపణలు తీవ్ర చర్చకు దారితీశాయి. అవసరం లేకపోయినా కెమెరాలను దగ్గరగా తీసుకెళ్లి శరీర భాగాలపై కేంద్రీకరించడం, ఆ దృశ్యాలను సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా పంచడం వంటి ధోరణులు పెరుగుతున్నాయని సినీ వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ పరిస్థితుల నేపథ్యంలో కన్నడ చిత్ర పరిశ్రమకు చెందిన పలువురు నటీమణులు బహిరంగంగా స్పందించారు. ముఖ్యంగా సప్తమి గౌడ ఈ అంశంపై స్పష్టమైన అభిప్రాయం వ్యక్తం చేశారు. కాంతార చిత్రంతో విస్తృత గుర్తింపు పొందిన ఆమె, తన సామాజిక మాధ్యమ ఖాతా ద్వారా మహిళా కళాకారులను కళాకారులుగానే చూడాలని విజ్ఞప్తి చేశారు. ఉద్దేశపూర్వకంగా కెమెరాలను జూమ్ చేసి అవమానకర కోణాల్లో చిత్రీకరించడం పూర్తిగా అనైతికమని ఆమె పేర్కొన్నారు. "మేము మా పనికోసం వేదికపైకి వస్తాం. అనవసరంగా దగ్గరగా చిత్రీకరించడం మా గౌరవాన్ని దెబ్బతీయడమే" అంటూ ఆమె భావోద్వేగంతో స్పందించారు. కళాకారిణుల ప్రతిభ, కృషి కంటే వారి దుస్తులు లేదా శరీరాకృతులపై దృష్టి పెట్టడం సమంజసం కాదని ఆమె అభిప్రాయపడ్డారు. మహిళలను వస్తువులుగా చూపించే ధోరణి మారాల్సిన సమయం వచ్చిందని పేర్కొన్నారు. సప్తమి గౌడ అభిప్రాయానికి రుక్మిణి వసంత్, ఆషిక రంగనాథ్ మద్దతు తెలిపారు. బహిరంగ కార్యక్రమాల్లో మహిళా నటుల ఫోటోలు, దృశ్యాలను అసభ్యకర కోణాల్లో చిత్రీకరించడం అసహ్యకరమని, ఇది పూర్తిగా ఆమోదయోగ్యం కాదని వారు స్పష్టం చేశారు. మీడియా ప్రతినిధులు, డిజిటల్ వేదికల నిర్వాహకులు కళాకారిణుల వ్యక్తిగత గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత కలిగి ఉన్నారని గుర్తుచేశారు. సామాజిక మాధ్యమాల విస్తరణతో సినీతారలకు అభిమానుల మద్దతు పెరిగినప్పటికీ, వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగించే ధోరణులు పెరగడం ఆందోళనకరమని పరిశ్రమ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. కళను గౌరవించే వాతావరణం ఏర్పడాలంటే చిత్రీకరణలో నైతిక ప్రమాణాలు పాటించాల్సిన అవసరం ఉందని వారు సూచిస్తున్నారు. మహిళా కళాకారిణులను గౌరవంతో చూడాలని కోరుతూ ప్రారంభమైన ఈ స్వరానికి కన్నడ చిత్రసీమలోని పలువురు నటీనటులు మద్దతుగా నిలవడం విశేషం. బహిరంగ వేదికల్లో గౌరవప్రదమైన సంస్కృతి నెలకొల్పాల్సిన అవసరం ఉందన్న సందేశం ఇప్పుడు సినీ వర్గాల్లో ప్రధాన చర్చగా మారింది.

## కమల్ హాసన్ రజనీకాంత్ కలయిక ఎప్పుడంటే..?




**చెన్నై** 46 ఏళ్ల దీర్ఘ విరామం తర్వాత లెజెండరీ నటులు కమల్ హాసన్, రజనీకాంత్ ఒకే తెరపై కనిపించబోతున్నారనే వార్తతోనే సినీ ప్రపంచం ఉత్కంఠగా ఎదురుచూస్తోంది. ప్రస్తుతం 'కేహెచ్ఎక్స్ఆర్కే' వర్కింగ్ టైటిల్‌తో రూపొందుతున్న ఈ మల్టీస్టారర్‌కు నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వం వహిస్తున్నాడు. సంగీతాన్ని అనిరుధ్ రవిచందర్ అందిస్తున్నారు. ప్రతి రోజు ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన ఏదో ఒక అప్డేట్ నెట్టింట వైరల్ అవుతూ సినిమాపై హైప్‌ను మరింత పెంచుతోంది. తాజాగా అభిమానులంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ప్రశ్నకు అనిరుధ్ క్లారిటీ ఇచ్చాడు. ఈ భారీ చిత్రం షూటింగ్ వచ్చే ఏడాది ప్రారంభమవుతుందని ఆయన వెల్లడించాడు. ప్రస్తుతం కమల్ హాసన్, రజనీకాంత్ తమ తమ కమిట్‌మెంట్స్ పూర్తి చేసుకున్న తర్వాత ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌లో చేరనున్నట్లు సినీ వర్గాల్లో సమాచారం వినిపిస్తోంది. భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ చిత్రాన్ని రెడ్ జెయింట్ మూవీస్ నిర్మిస్తోంది. ఈ సినిమాను 80వ దశకం, 90వ దశకాల్లో వాడిన ఫిల్మ్ కెమెరాలతో చిత్రీకరించాలనే ఆలోచనలో దర్శకుడు నెల్సన్ ఉన్నాడన్న వార్తలు కూడా ఆసక్తి రేపుతున్నాయి. ఇప్పటికే విడుదలైన ప్రత్యేక గ్లింప్స్‌ను కూడా అదే శైలిలో తీర్చిదిద్దాలని యోచించినప్పటికీ, సమయాభావం కారణంగా డిజిటల్ విధానంలో రూపొందించారనే సమాచారం వినిపిస్తోంది. ఇప్పటికే విడుదలైన స్పెషల్ గ్లింప్స్‌లో కమల్, రజనీ తమ తమ ప్రత్యేక శైలిలో కనిపిస్తూ అభిమానులను అలరించారు. కాస్ట్యూమ్స్, బూట్లు, బెల్ట్, గడియారం, కళ్లద్దాలు వంటి స్టైలిష్ అంశాలతో ఒకరినొకరు డామినేట్ చేసేలా చూపించిన తీరు ప్రేక్షకుల్లో ఉత్సాహాన్ని రెట్టింపు చేసింది. కమల్ రజనీ రీయూనియన్ కోసం దశాబ్దాలుగా ఎదురు చూస్తున్న అభిమానులకు ఈ అప్డేట్ ఖచ్చితంగా అదిరిపోయే వార్తే. మరి దర్శకుడు నెల్సన్ దిలీప్ కుమార్ ఈ ఇద్దరు దిగ్గజాలతో ఎలాంటి కథను తెరపై ఆవిష్కరిస్తాడో అన్న ఉత్కంఠ రోజురోజుకూ పెరుగుతోంది.

## సెమీస్ వరకు దూసుకెళ్లి

### కివీస్ చేతిలో దక్షిణాఫ్రికా చిత్తు



**కోల్‌కతా ,4 మార్చి :** టీ-20 ప్రపంచకప్ తొలి అర్ధఫైనల్ పోటీలో దక్షిణాఫ్రికా జట్టు మరోసారి కీలక దశలో తడబడి 'ఛోకర్స్' ముద్రను దూరం చేసుకోలేకపోయింది. కోల్‌కతాలోని మైదానంలో జరిగిన ఈ మ్యాచ్‌లో న్యూజిలాండ్ జట్టు ఏకపక్షంగా విజయం సాధించి తుది పోటికి అర్హత సాధించింది. టాస్ గెలిచిన న్యూజిలాండ్ కెప్టెన్ మిచెల్ సాంట్నర్ ముందుగా బంతి విసిరే నిర్ణయం తీసుకున్నాడు. తొలుత బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా జట్టు నిర్ణీత ఓవర్లలో 170 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. ఒక దశలో ఐదు వికెట్లకు 77 పరుగులతో కష్టాల్లో పడిన ఆఫ్రికా జట్టును మార్కో జాన్సెన్ అజేయ అర్ధశతకంతో ఆదుకున్నాడు. 30 బంతుల్లో 55 పరుగులు చేసి జట్టుకు పోరాడే స్కోరు అందించాడు. అతనికి తోడుగా ట్రిస్టన్ స్టబ్స్ 29 పరుగులు చేసి ఆరో వికెట్‌కు విలువైన భాగస్వామ్యం నెలకొల్పాడు. అయితే 170 పరుగుల లక్ష్యాన్ని న్యూజిలాండ్ జట్టు కేవలం 12.5 ఓవర్లలోనే ఛేదించడం సంచలనం సృష్టించింది. కేవలం ఒక వికెట్ మాత్రమే కోల్పోయి గెలవడం దక్షిణాఫ్రికా బౌలింగ్ వైఫల్యాన్ని బహిర్గతం చేసింది. న్యూజిలాండ్ తరఫున ఫిన్ అలెన్ 100 పరుగులతో చెలరేగాడు. ఎనిమిది సిక్సర్లు, పది బౌండరీలతో అతడు ఆడిన ఇన్నింగ్స్ మ్యాచ్‌ను పూర్తిగా కివీస్ వైపు తిప్పింది. అతనికి తోడుగా టిమ్ సీఫెర్ట్ 58 పరుగులు చేసి జట్టుకు బలమైన ఆరంభం ఇచ్చాడు. దక్షిణాఫ్రికా బౌలర్లలో కగిసో రబడా ఒక్క వికెట్ సాధించగా, మిగిలినవారు పూర్తిగా నిరాశపరిచారు. న్యూజిలాండ్ బౌలర్లలో మాట్ హెన్రీ, రచిన్ రవీంద్ర తలా రెండు వికెట్లు తీసి ప్రత్యర్థిని కట్టడి చేశారు. సెమీఫైనల్ వరకు ఓటమి లేకుండా దూసుకొచ్చిన దక్షిణాఫ్రికా జట్టు కీలక దశలో విఫలమవడం అభిమానులను నిరాశపరిచింది. మరోవైపు, అద్భుత ప్రదర్శనతో న్యూజిలాండ్ జట్టు ఫైనల్‌కు చేరుకుని కప్ దిశగా బలమైన అడుగు వేసింది. మొత్తంగా ఈ మ్యాచ్ దక్షిణాఫ్రికా జట్టుకు మరో చేదు జ్ఞాపకంగా మిగిలిపోగా, న్యూజిలాండ్‌కు చారిత్రాత్మక విజయంగా నిలిచింది.

## చరిత్ర సృష్టించిన టీ 20 ప్రపంచకప్




**హైదరాబాద్** అంతర్జాతీయ క్రికెట్ మండలి నిర్వహించిన పురుషుల టీ20 ప్రపంచకప్ 2026 టోర్నమెంట్ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అత్యధిక వీక్షణలను నమోదు చేసి సరికొత్త రికార్డు సృష్టించింది. క్రికెట్ పట్ల భారత అభిమానులకు ఉన్న అపారమైన మక్కువ ఈ గణాంకాల ద్వారా మరోసారి స్పష్టమైంది. కేవలం భారతదేశంలోనే ఈ టోర్నమెంట్‌ను వీక్షించిన వారి సంఖ్య 50 కోట్లను దాటడం విశేషం. ప్రపంచకప్ చరిత్రలో ఒక సంచికకు ఇంతటి భారీ స్థాయిలో ఆదరణ లభించడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఈ చారిత్రాత్మక విజయంపై భారత క్రికెట్ నియంత్రణ మండలి కార్యదర్శి ఆనందం వ్యక్తం చేశారు. సామాజిక మాధ్యమ వేదికగా స్పందించిన ఆయన, క్రికెట్‌ను ప్రపంచవ్యాప్తంగా మరింత విస్తరింపజేయాలనే లక్ష్యంతో ఈ టోర్నమెంట్ ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. కేవలం దూరదర్శన్ ప్రసారాల్లోనే కాకుండా అంతర్జాల వేదికలపై కూడా అభిమానులు విశేష ఆసక్తి చూపారని తెలిపారు. ముఖ్యంగా జియో హాట్‌స్టార్‌లో ఒకేసారి 6 కోట్లకు పైగా ప్రేక్షకులు ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించడం అరుదైన ఘట్టమని పేర్కొన్నారు. నాకౌట్ దశలోకి ప్రవేశించిన నేపథ్యంలో భారత అభిమానుల మద్దతుతో మరిన్ని రికార్డులు నమోదయ్యే అవకాశముందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇక అంతర్జాతీయ క్రికెట్ మండలి అధికారిక ప్రసార వేదిక అయిన ఐసీసీ టీవీ కూడా గణనీయమైన వృద్ధిని సాధించింది. 2024 సంచికతో పోలిస్తే వినియోగదారుల సంఖ్య 28 శాతం పెరిగింది. వీక్షణ సమయం 56 శాతం మేర పెరగడం విశేషం. సామాజిక మాధ్యమ వేదికలపై వీడియో వీక్షణలు ఇప్పటికే 10 బిలియన్లను దాటినట్లు నిర్వాహకులు వెల్లడించారు. మొత్తంగా చూస్తే, టీ20 ప్రపంచకప్ 2026 కేవలం క్రీడా పోటీగానే కాకుండా ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ ప్రజాదరణను మరింత ఎత్తుకు చేర్చిన మహోత్సవంగా నిలిచింది. అభిమానుల ఉత్సాహం, సాంకేతిక వేదికల విస్తరణ, ప్రత్యక్ష ప్రసారాల సౌకర్యం కలిసివచ్చి ఈ సంచికను చరిత్రలో చిరస్థాయిగా నిలిపాయి.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com